29.3.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:13 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

చందాదారులకు మనవి

జమీన్‌రైతు పత్రిక సంవత్సర చందా అందరు చందా దారులకు 31.3.96 తో అయిపోతుంది. 1.4.96 నుండి జరుగు సంవత్సర చందా, మరియు పోయిన సంవత్సరం నిల్వ వున్న వారు దయచేసి వెంటనే చెల్లించి పత్రిక నిర్వహణకు సహాయపడ వలసిందిగా ప్రార్థన.

- మేనేజరు

అమ్మా, నాకూ టిక్కెట్...

ఉభయ తెలుగు దేశం పార్టీల టిక్కెట్ల పంపకం పూర్తి కావచ్చింది. ఈ పత్రిక పాఠకుల చేతికందే సరికి జాబితాలు వెల్లడై పోతాయి కూడా! ఈ రెండు పార్టీలకూ ఈ ఎన్నికలు అగ్ని పరీక్ష వంటివి. ఇందులో కనీస పాటి స్థానాలు గెల్చుకున్న వారికే రాజకీయ భవిష్యత్తు; అది జరగకుంటే అంధకారమే! చావో, బ్రతుకో తేల్చుకోవలసిన అగత్యంలో రెండు పార్టీలూ ఎన్నికల సమరం చేయాలి. ఈ పోరాటంలో చంద్రబాబు నాయుడుకు సిపిఐ, సిపిఎం కామ్రేడ్ల అండ దండలు లభిస్తున్నాయి; రెండు వందల మంది ఎమ్మెల్యేల బలం వుంది; అధికారం చేతిలోనే వుంది; డబ్బుకు కొరత లేదు. కాని లక్ష్మిపార్వతి పరిస్థితి వేరు; అసహాయ శూరురాలుగా కదన రంగంలో కాలు కదపాలామె. ఆమె వెంట ఎమ్మెల్యేలు లేరు. అధికారం లేదు. మిత్ర పక్షాలూ లేవు. వున్న ఒక్క అల్లుడూ అలుక పాన్పు ఎక్కి వున్నాడు. చతురంగ బలాలతో, అర్ధ, మహా అతిరథులు పెక్కుంద్రను వెంట బెట్టుకొని ఉత్తర గోగ్రహణానికి కదం తొక్కిన కురుసేన పై, ఉత్తర కుమారుడు రథసారథిగా ఒంటరిగా ఎదురొడ్డి నిల్చిన అర్జునుడి వలె వుంది ఆమె పరిస్థితి ఇప్పుడు.

> **ఎన్టీఆర్ అసలైన వారసురాలిగా లక్ష్మిపార్వతికే జనాదరణని ఎన్నికల ముందే తేలిపోవడంతో చంద్రబాబు అయోమయంలో పడిపోయాడు; అక్కడ. టిక్కెట్లు అడిగే వారెక్కువౌతుంటే ఇక్కడ వద్దనే వారు జాస్తిగా వున్నారు!**

అయితే విడ్డూరమల్లా ఎక్కడంటే - పార్టీ టిక్కెట్ల కోసం మహా మహా కొమ్ములు తిరిగిన వారు వందల సంఖ్యలో ఆమె ఇంటి పై పడి ప్రాణం తోడేస్తుంటే - చంద్రబాబు ఇంట్లో టిక్కెట్ ఇస్తాననగానే భయపడి పారిపోయే వారిని గేటుకు అడ్డం పడి వెనక్కు తీసుక రావలసి వస్తున్నది ఆమె ఇంట్లో - 'అమ్మా నాకూ టిక్కెటివ్వవా' అన్న అభ్యర్థనలు మార్మోగుతుంటే. 'ఈయనింట్లో - వద్దు బాబోయ్ - నన్ను వదిలేయండి' అన్న ఆక్రందనలు విన్పిస్తున్నాయి.

టిక్కెట్ల పంపకం లక్ష్మిపార్వతికి పెద్ద తలనొప్పిగా పరిణ మించింది. వున్న సీట్లు తక్కువ. అడిగే వారు

వరకు నెరవేర్చు కోగలరన్నది జాబితా చూస్తే తప్ప చెప్పలేము.

చంద్రబాబు పరిస్థితి వేరుగా వుంది. ఆయనకు తగినంత మంది అభ్యర్థులు దొరకక మంత్రులను, ఎమ్మెల్యేలను అభ్యర్థులుగా నిలబెట్ట డానికి యత్నిస్తున్నారు. వారు మాకు వద్దంటే, మాకు వద్దని దండం పెడుతున్నారు. కొన్ని నియోజక వర్గాలలో ఆయనకు మనిషి దొరకడం లేదు. పలువురు నాయకులు చంద్రబాబుకు ఎదురు పడితే ఎక్కడ తమను నిలబడమని మొగమాట పెడతాడోనని ముఖం చాటేస్తున్నారు.

ఈ పరిస్థితికి కారణం - ఎన్టీఆర్‌కు నిజమైన వారసు రాలిగా జనం లక్ష్మిపార్వతిని ఆదరిస్తున్నారన్న అభిప్రాయం కల్గడమే. కోనసీమలోనే చూశారు జనం; ఆమె చైతన్య రథం వెంట పరుగులు తీశారు; పూలు చల్లి హారతులు కొట్టారు. ఆ ఆదరణ, ఆ అభిమానం చంద్రబాబు శిబిరంలో చెమటలు పట్టిస్తున్నాయి. రామారావు గారికి రాజకీయ వారసురాలిగా ఆమెను జనం గుర్తిస్తే చంద్రబాబు తెలుగు దేశం ఒట్టి డమ్మీ పార్టీగా మిగిలిపోయే ప్రమాదం వుంది. ఎన్నికల్లో ఆమె పై చేయి సాధిస్తే చంద్రబాబు గతి ఇంతే సంగతులు.

అందువల్లే ఆయనలో రోజు రోజుకీ టెన్షన్ పెరిగిపోతూ వుంది. నంది పందిని, పందిని నంది చేసైనా సరే లక్ష్మిపార్వతి స్పీడుకు బ్రేక్ వేయడానికి అష్ట కష్టాలు పడుతున్నా రాయన. తన శక్తి యుక్తులన్నింటినీ సమీకరించి ఎన్నికల సమరంలో పోరాటం సల్పడం ఆయనకు తప్పనిసరి.

బాబో, నన్నొదిలెయ్!

ఎక్కువ. ప్రతి ఒక్కరూ ఆమెను బెదరిస్తున్నారు, భయ పెడుతున్నారు, బ్రతిమి లాడుతున్నారు. టిక్కెట్టివ్వకుంటే తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేయవలసి వుంటుందని ఆగం చేస్తున్నారు. ఈ ఒత్తిడులకు లొంగకుండా, కేవలం విధేయత, గెల్చే అవకాశాలు మాత్రమే పరిగణనకు తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేయాలన్నది లక్ష్మిపార్వతి ఉద్దేశ్యం. అయితే ఆమె తన సంకల్పాన్ని ఎంత

కాకుండా, నిజామాబాద్ వంటి తెలంగాణా ప్రాంతాలలోనూ లక్ష్మిపార్వతి సభలకు జనం విరగబడి రావడంతో ఈ అభిప్రాయం బలపడి పోతున్నది. బుధ, బేస్త వారాలలో ఆమె బోధన్ ప్రాంతంలో పర్యటిస్తే తెలంగాణీయులు ఆమెను ఎన్టీఆర్‌ను స్వాగతించినట్లే స్వాగతించారు ముఖం మాడ్చి వేసే ఎండలో, రోడ్డు ప్రక్కన చెట్టు నీడ కూడా లేనప్పటికీ గంటల తరబడి ఆమె రాక కోసం ఎదురు

అయితే ఆయన ఆరాటమే తప్ప, ఎమ్మెల్యేల నుంచి ఏ మాత్రం సహకారం అందడం లేదు. లక్ష్మిపార్వతి సభలకు జనం వస్తున్న పుటికీ, ఆ స్పందనను ఓట్లుగా మల్చుకొనే చాకచక్యం, రాజకీయ పరిణతి, ఎన్నికల యంత్రాంగం ఆమెకు లేవని; అందువల్ల మనం గట్టిగా పని చేస్తే తెలుగు దేశం ఓట్లను దండిగా ఆకర్షించి ఆమెను జీరో

కొరవ 5 పేజీలో

ఆంధ్ర పెద్దల మాటకు విలువే లేదా?

కాంగ్రెస్ టిక్కెట్ల వ్యవహారం రంజు రంజుగావుంది. మొత్తం 42 నియోజక వర్గాలలోనూ ప్రధాని శ్రీ పివి తన స్వంత అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడంతో ఆంధ్ర నాయకులు మూగవారై పోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు, ఇప్పటికి అభ్యర్థుల నిర్ణయంలో పివి వైఖరి విభిన్నంగా వుంది. అప్పుడాయన ఆంధ్ర నాయకుల మాటకు చాలా విలువ ఇచ్చారు. ఆనాటి ముఖ్యమంత్రిగా శ్రీ విజయ భాస్కర రెడ్డి పలు స్థానాల విషయంలో పివిని గద్దించి మరీ తన అభీష్టం నెరవేర్చు కున్నారు. ఇప్పుడా పరిస్థితి లేదు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన కేంద్ర కమిటీ సమావేశాలలో పాల్గొన డానికి పిసిసి రోశయ్య, సిఎల్‌పి జనార్దన రెడ్డిలకు మాత్రమే ఆహ్వానా లందాయి. అగ్ర నాయక త్రయం - కోట్ల, నేదురుమల్లి, వైఎస్‌లు ముగ్గురికీ పిలుపు రాలేదు. వారి ప్రమేయం లేకుండానే తొలి జాబితా తయారై పోయింది. పివి తన స్వంత నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర నాయకులను పెద్దగా పట్టించు కోలేదు.

> **అభ్యర్థుల నిర్ణయం పివి స్వయంగా చేస్తున్నారు; ఎవర్నీ సంప్రదించడం లేదు, సలహా పడడం లేదు; టిక్కెట్ల ఆరాటం అన్నిటిలో కంటే కాంగ్రెస్‌లోనే అధికం; మహామహులంతా ఢిల్లీలో చకోర పక్షులై వున్నారు!**

తన అభిప్రాయాలు సరే - కనీసం తన సీటు విషయంలో కూడా సీరియస్‌నెస్ చూపకుండా, తొలి జాబితాలో తన పేరును సందేహంలో పెట్టడం పట్ల కోట్ల చాలా అసంతృప్తితో వున్నారు. తొలి జాబితా 16 మందిలో ఆయన పేరు వచ్చినప్పటికీ, అది ఫైనల్ కాదని ఆ తర్వాత వార్తలు వ్యాపింప జేశారని, ఇది తనను అవమా నించడమేనని మండి పడుతున్నారాయన.

తన జిల్లాకు సంబంధించిన రాజంపేట నియోజక వర్గాన్ని సస్పెన్స్‌లో పెట్టడం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి కినుక తెప్పించింది. సారాయి కుబేరుడు శ్రీ ఆదికేశవులు నాయుడు కాంగ్రెస్ టిక్కెట్ అడిగి నందువల్ల ఆయనకు చిత్తూరు ఇస్తే అదే కులానికి చెందిన రాజంపేట సాయి ప్రతాప్‌ను మార్చడం మంచిదని, అక్కడ మరొక రెడ్డికి అవకాశం ఇవ్వాలని పివి భావిస్తున్నారట. అందువల్లనే ఆయన దానిని పెండింగ్‌లో పెట్టారు.

అయితే ప్రధాని శ్రీ పివి ఈ అలకలు, ఆగ్రహాలను ఏ మాత్రం పట్టించు కోవడం లేదు. ఇవేవీ తనకు తెలియనట్లే నిర్ణయాలు తీసుకొం టున్నారాయన. ఆంధ్రాలో కాంగ్రెస్‌కు అమోఘమైన విజయా వకాశాలున్నా యన్నది పివి నమ్మకం. ఆంధ్ర, తమిళ నాడులలో కలిసి కనీసం 50 స్థానాలు కాంగ్రెస్ స్వంత ఖాతాయని ఆయన భావిస్తున్నారు. అందువల్ల అభ్యర్థుల నిర్ణయంలో ఆయన తన అంచనా ప్రకారం నడుస్తున్నారు.


గెలుపు అవకాశాల పట్ల ప్రతి కాంగ్రెస్ వారికీ ఇటువంటి ఆశలే

కొరవ 5 పేజీలో

ఇండ్లు - ఇండ్ల ప్లాట్లు అమ్మబడును

"శ్రీనగర్" కాలనీ


ఎల్.పి.నెం: 85/89



నెల్లూరు టౌన్ అయ్యప్పగుడికి నేరుగా వేదాయపాళెం దక్షిణపు బైపాస్ సిగ్నల్‌కు అల చెరువిలో రైల్వే స్టేషన్‌కు తూర్పు టౌన్ ప్లానింగ్ అప్రూవ్ కాబడి (L.P. 85/89) 60 x 30 అడుగుల కొలతలు గల్గిన ఇండ్ల ప్లాట్లు అమ్మబడును.

ప్రత్తివారి సత్రం వద్ద ఇండ్ల ప్లాట్లు

నెల్లూరు నవాబుపేట మైపాడు రోడ్డులో ప్రత్తివారి సత్రంను ఆనుకొని దక్షిణం వైపు బైపాస్ రోడ్డుకు ఆనుకొని పడమర వైపు శ్రీనగర్ కాలనీలో 28 అంకణములు మొదలు 50 అంకణముల వరకూ ఇండ్ల ప్లాట్లు మంచి నీటి వసతి గల్గినవి. అందరికి అందుబాటైన ధరలో అమ్మబడును.



ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్ నవాబుపేట బంగ్లాతోట వద్ద వార్డు నం. 1 డోర్ నం. 1022 లో షుమారు 85 అంకణాల స్థలంలో 17 అంకణముల నుండి 4 అంకణముల వరకు కట్టుబడి గల అందరికి అందుబాటైన ధరలో విడివిడిగా లేక మొత్తంగా అమ్మబడును.



వివరములకు సంప్రదించండి

గున్నం వెంకట్రామిరెడ్డి | గున్నం పెదవెంగళరెడ్డి | పి. శ్రీనివాసులు రెడ్డి

S/o. పెద్ద వెంగళరెడ్డి
1/1022, బంగ్లాతోట
నవాబుపేట, నెల్లూరు.
ఫోన్: 24853

ప్రత్తివారి సత్రం వద్ద
మైపాడు రోడ్డు - నవాబుపేట
నెల్లూరు - 524 002.
ఫోన్ నెం. 24853

శ్రీ విజయలక్ష్మి ఫైనాన్స్ కార్పొరేషన్
దండాయుధపురం,
మద్రాసు బస్టాండు సమీపం
నెల్లూరు. ఫోన్: 26034

{"} వాయిదాల సౌకర్యం కూడా కలదు
{"} మొత్తం చెల్లించిన వారికి వెంటనే రిజిష్టర్ చేయబడును.
సగం సొమ్ము అడ్వాన్సుగా చెల్లించి మిగతా పైకము 10 సులభ వాయిదాలలో చెల్లించ వచ్చును.

ఎన్నికలప్పుడు కొంటే ఎంతో లాభమిచ్చే షేర్లు

ఎన్నికల ప్రకటనతో స్టాక్ మార్కెట్‌లో స్తబ్దత ఏర్పడింది. మే 10 తేది వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితులను బట్టి చూస్తే ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్‌కు మంచి రోజులు వస్తాయన్న ఆశ కల్గుతూంది. ప్రతి ఎన్నికల తర్వాతా, కొత్త బడ్జెట్ వచ్చే లోగా షేర్ల ధరలు పెరగడం మన దేశంలో ఆనవాయితీ.

ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు నిధు లందించడం పారిశ్రామిక వేత్తలకు తప్పనిసరి. నూటొకసుల లెక్కలో నోట్ల కట్టలు అందుకొనే రాజకీయ వాదులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిశ్రమల వారిని నిరాశ పర్చలేరు. వారి కనుకూలమైన నిర్ణయాలు తీసుకోక తప్పదు. ఏ పార్టీకైనా నూటొకసు లందుకోవడం తప్పనిసరి; ఆ తర్వాత అనుకూల విధానపర నిర్ణయాలతో అందుకు కృతజ్ఞత చెల్లించడమూ తప్పనిసరి!

తమిళనాడులో జయలలిత, కాంగ్రెస్ కలిసి పోవడం మార్కెట్‌కు సంబంధించి శుభ శకునంగా భావిస్తున్నారు. ఈ కలయిక వల్ల కాంగ్రెస్ 29 పార్లమెంటు స్థానాలు గెల్చు కొంటుందని అంచనా. ఆ నమ్మకంతోనే, ఇద్దరి మధ్య పొత్తు వార్తలు వెలువడిన వెంటనే ఇండెక్స్ 68 పాయింట్లు పెరిగింది. మ్యూచ్యువల్ ఫండ్స్ అంచనాల ప్రకారం ఎన్నికల తర్వాత మార్కెట్ పుంజుకొనే అవకాశాలు బాగా వున్నాయి. అయితే అప్పుడూ అన్ని కంపెనీల ధరలూ, విచక్షణా రహితంగా పెరిగిపోయే అవకాశం లేదు. స్థిరమైన, సజీవమైన కంపెనీలకే ఈ అవకాశం. విదేశీ సంస్థల ప్రాబల్యం వున్న కంపెనీల షేర్లకు మంచి భవిష్యత్తు వుంటుంది.

అశోక్ లేలాండ్, అపోలో టైర్

ఎన్నికల ఫలితాలు వచ్చే లోపల, రానున్న నెల రోజులలో కొన్ని ముఖ్యమైన షేర్లు కొనడం మంచిది.

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

ఇండెక్స్ తగ్గిన సమయాలలోనే కొనుగోళ్లు జరపాలి. విదేశీ సంస్థాగత పెట్టుబడి దారుల అంచనా ప్రకారం ఆటోమొబైల్ పరిశ్రమ రానున్న ఏడాదిలో మంచి భవిష్యత్తు కల్గి వుంటుంది. అందువల్ల అశోకా లేలాండ్, ప్రీమియర్ ఆటో షేర్లను గమనిస్తూ వుండి, సమయం వచ్చినప్పుడు కొనుగోలు చేయవచ్చు. అపోలో టైర్ షేర్ బాగా పెరిగే అవకాశం వుంది. తగ్గు ఇండెక్స్‌లో ఎంపిక చేసుకో దగిన షేరు ఇది.

బ్యాంకు వడ్డీ రెండు రూపాయలు

దేశంలో బ్యాంకుల వడ్డీ రేట్లు పెరిగి పోతూనే వున్నాయి. 95 అక్టోబరు - డిసెంబరు నెలల మధ్య 19 - 20 శాతంగా వున్న వడ్డీ రేటు, ఫిబ్రవరి నాటికి 21 శాతానికి పెరిగింది. ఏప్రిల్‌కు ఇది 24 శాతానికి పెరిగినా ఆశ్చర్యం లేదు. ఇంత అధిక వడ్డీకి అప్పు తీసుకొనేందుకు కూడా తమ దగ్గర ఖాతాదారులు రెడీగా వున్నారని బ్యాంకు నిర్వాహకులు ధీమాగా చెప్తున్నారు.

అదే తీరులో డిపాజిట్లపై 14 శాతం వడ్డీ ఇస్తున్నా రిప్పుడు. ఎన్ఆర్ఐ డిపాజిట్ల మీద 18 శాతం వడ్డీ చెల్లిస్తున్నారు. అయితే ఇంత అధిక వడ్డీ కోరి కట్టే డిపాజిట్ల సొమ్మును

ఐటిసి పన్ను బాకీలకు ప్రజల నుంచే దండకం!

ఐటిసి కంపెనీ తమ సిగరెట్ల ధరలను విపరీతంగా పెంచి వేస్తున్నది. సిజర్స్, విల్స్, క్లాసిక్ సిగరెట్ల ధరలను పెట్టెకు ఒక రూపాయి వంతున; గోల్డ్‌ఫ్లేక్ కింగ్స్ బ్రాండును అర్ధ రూపాయి లెక్కన పెంచారు.

హఠాత్తుగా ఇట్లా ధరలు పెంచడానికి కారణం - ఐటిసికి ఎక్సైజ్ శాఖ వడ్డించిన 350 కోట్ల పన్నుల భారమే. ఎప్పుడో, ఏడెని మిదేళ్ల క్రితం ఐటిసి ఈ ఎక్సైజ్ సుంకాన్ని ఎగ్గొట్టిందనే ఆరోపణ వచ్చింది. ఆ సమస్య ఇంత కాలం కోర్టులలో నలిగి, నలిగి ఇప్పుడు పరిష్కారమైంది. న్యాయ స్థానం తీర్పు ప్రతిఫలంగా 350 కోట్లు ప్రభుత్వానికి చెల్లించక తప్పలేదు. ఈ నెలలో 170 కోట్లు కట్టి వేశారు; వచ్చే డిసెంబరు లోగా తక్కిన 180 కోట్లు, దానికయ్యే వడ్డీ కట్టేందుకు ఐటిసి అంగీక రించింది. ఇంకొక ప్రక్క ఎక్సైజ్ శాఖ 1200 కోట్ల పన్ను బాకీకి నోటీసు ఇచ్చింది.

ఈ లోటును పూరించు కోవడానికి సిగరెట్ల ధరలు పెంచేశారు. ఆ బరువంతా ఇప్పుడు ప్రజలే మొయ్యాలి.

రైల్వే బాండ్లు విఫలం

ఐడిబిఐ బాండ్ల సూపర్ హిట్‌తో రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన రైల్వే బాండు ఘోరంగా విఫల మైనాయి. 16.5 శాతం వడ్డీ ఆకర్షణతో 750 కోట్లు సేకరించడానికి బాండ్లు ప్రకటిస్తే కేవలం 100 కోట్లు వచ్చాయి. ఐడిబిఐ కంటే అర్ధ శాతం అధిక వడ్డీ ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.

టీకా పోటీల్

సంస్కృత ఆర్థిక విధానాల ... [illegible]
... 11 ... [illegible]

చంద్ర తంత్రానికి సుప్రీం మంత్రం

చంద్రస్వామి బండారం బయట పెట్టేందుకు పాక్షాత్తు సుప్రీం కోర్టు కంకణం ధరించింది. గత ఎనిమిదేళ్లుగా ఈ టక్కరి తాంత్రికుడి పై వచ్చిన ఆరోపణలు, పేరుకుపోయిన కేసులు, చేసినట్లు చెప్పబడుతున్న అకృత్యాల పై దర్యాప్తు జరిపి, నిజం నిగ్గు తేల్చవలసిందిగా సుప్రీం కోర్టు చాలా కఠిన పదాలతో సిబిఐ అధికారులను ఆదేశించింది. సిబిఐని మందలించడమంటే కేంద్రంలో వున్న ప్రభుత్వాన్ని అభిశంసించడమే! పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇటువంటి మొట్టి కాయలు తినవలసి రావడం ప్రధాని పివికి పెద్ద సంకటమే.

చంద్రస్వామికి, పివికి చాలా దగ్గరి సన్నిహితం వుందన్న సంగతి జగద్విదితం. ప్రధాని నివాసంలోకి ఎటువంటి ఆంక్షలు, ఆటంకాలు లేకుండా; సెక్యూరిటీ తనిఖీకి నిలబడకుండా నేరుగా దూసుక పోయే కారు చంద్రస్వామిది ఒక్కడిదే నంటారు. ఈ సాన్నిహిత్యం వల్లనే చంద్రస్వామి పై అన్ని ఆరోపణలు వచ్చినా సిబిఐ ఇంత కాలం ఏమీ చేయలేక, చేతులు ముడుచుకొని కూర్చొని వుందని భావించాలి. సుప్రీం కోర్టుకూ అదే అభిప్రాయం కలిగినట్లు వుంది.

విదేశీ మారక ద్రవ్య నిబంధనలను వుల్లంఘించారనే అనుమానంతో ఎనిమిదేళ్ల క్రితం చంద్రస్వామి ఆశ్రమం పై దాడులు జరిపి, సోదా చేశారు. కానీ ఆతర్వాత ఏ చర్యా లేదు; తాను వెయ్యి సార్లు విదేశీ పర్యటనలు జరిపానని, అందుకు 300 కోట్ల వరకు ఖర్చు అయ్యిందని ఒకసారి చంద్రస్వామే స్వయంగా ప్రకటించారు. అంత డబ్బు ఆయన కెక్కడి నుంచి వచ్చిందో ఎవ్వరూ, ఎవరూ ఆరా తీయలేదు; ఆయుధాల స్మగ్లర్ అద్నాన్ ఖషోగి, అత్యంత కిరాతక నేరస్తుడు దావూద్ ఇబ్రహీంలతో సంబంధా లుండడమే కాకుండా, చంద్రస్వామి పలుమార్లు వారి ఆతిథ్యం స్వీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ సిబిఐ ఆ సంగతే పట్టించు కోలేదు; బొంబాయి బాంబు ప్రేలుళ్లతో సహా పలు క్రూర, హింసాత్మక నేరాలతో సంబంధం వున్న నేరస్తుడు బబ్లూ శ్రీవాత్సవను పోలీసుల కళ్లు గప్పి, ఢిల్లీలోని తన ఆశ్రమంలో దాచి వుంచినట్లు చంద్రస్వామి పై ఆరోపణ వచ్చింది. కానీ శ్రీ వాత్సవ స్వయంగా ఆ విషయం ధృవ పరచినా సిబిఐ చేతులు ముడుచుకొని కూర్చొని వుంది; విపిసింగ్‌ను అప్రతిష్ట పాల్జేయడానికి అమెరికాలోని ఆయన కుమారుడి పేర ఫోర్జరీ బ్యాంకు అకౌంట్ ధృవపత్రాలు సృష్టించిన సెయింట్ కిట్స్ కుంభకోణంలో చంద్రస్వామి కీలక పాత్రధారి. అయినా అతడిపై చర్య లేదు; చెప్పుకొంటూ పోతే చంద్రస్వామి నేర భారతం ఒక గ్రంథానికి సరిపడా వుంటుంది.

రాజకీయ సంబంధాలు, పలుకుబడి, ధన సంపద, బ్లాక్ మెయిల్ నైపుణ్యంచంద్రస్వామిని ఇంత కాలం చట్టానికి అతీతుడ్ని చేశాయి. కేంద్ర హోం మంత్రి రాజేష్ పైలట్ స్వయంగా చంద్రస్వామిని అరెస్ట్ చేయమని ఆదేశించినా, లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేసినా సిబిఐలో ఉలుకు పలుకు లేదు.

ఒక నేరస్తుడ్ని రక్షించడానికి సిబిఐ వంటి ప్రతిష్టాకర నేర పరిశోధనా సంస్థ ఇంత దిగజారి ప్రవర్తించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ప్రధాని పివి ఒ నుటో స్వయంగా నిందుతుడో కాదో మనకైతే తెలియదు కాని, ఆయన నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం రాజ్యాధికారాన్ని, సామాజిక న్యాయాన్ని, చట్టాల బాధ్యతలను చంద్రస్వామికి తాకట్టు పెట్టికొనగడం నిందవేయుదం కాదు.

ప్రభుత్వం ఇంత నగ్నంగా తన క్రియా శూన్యతను, కుత్సిత తత్వారాన్ని ప్రదర్శించి నప్పుడు సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నేర పరిశోధన తన నిర్వహణలో జరగాలని ఆదేశించడం ఎంతైనా సమంజసం కంటె చేను మేస్తున్నప్పుడు, ప్రజలను కాపాడడానికి న్యాయ వ్యవస్థ కార్య నిర్వహణాధ కారాన్ని నిర్వహించడ ం అభినందించ దగిన పరిణామం.

సిబిఐ డైరక్టరు, కేంద్ర రెవిన్యూ కార్యదర్శి, చంద్రస్వామి పై వచ్చిన ఆరోపణల పై దర్యాప్తు జరిపిన పోలీసు అధికారులు ఏప్రెల్ 2 తేది తన ఎదుట హాజరు కావాలని, ఫైళ్లన్నింటినీ అప్పగించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది; గత ఐదేళ్లుగా ఈ కేసులలో జరిగిన దర్యాప్తు పురోగతిని వివరించమని గద్దించింది; ఒక్క కేసులోనూ ఎందుకు ఛార్జి షీటు దాఖలు చేయలేదని నిలదీసింది. ఆ హుంకరింపుకు తట్టుకోలేక సిబిఐ అధికారులు తత్తరపడి, చంద్రస్వామి పై కేసు నడిపించడానికి ఒక్క కేసులోనూ సాక్ష్యాధారాలు లభించ లేదని నీళ్లు నమిలారు. ఆధారాలు లేకుంటే కేసు ఫైలును ఎందుకు మూసి వేయలేదని న్యాయ మూర్తులు తిరిగి ప్రశ్నించే సరికి సిబిఐ అధికారులకు సమాధానం చెప్పడం చేత కాలేదు. అందువల్లే సుప్రీం కోర్టు వారి పై చాలా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది.



ఇప్పటికైనా సిబిఐ అధికారులు రాజకీయ పలుకు బడులకు తలవంచ కుండా, నిజాయితీగా, నిష్పక్ష పాతంగా చంద్రస్వామి నేరాల నిజం ఆరా తీసి, తమ చేతులకు మురికి అంట లేదని రుజావు చేసుకోవాలి; చట్టానికి ఎవరూ అతీతులు కారని నిరూపించాలి. న్యాయ స్థానం జోక్యం ద్వారా వారికి తమ సమర్థతను రుజావు చేసుకొనే మహదవకాశం లభించింది. దాన్ని సద్వినియోగం చేసుకోవడం వారి కర్తవ్యం. సుప్రీం కోర్టు మంత్రంతోనైనా చంద్రస్వామి వంటి తంత్రగాళ్ల అరాచకాలకు అడ్డు కట్ట పడితే ప్రజలు సంతోషిస్తారు.



22.3.1946
వెల: 0-1-6 పేజీలు:8

పల్లెటూళ్ళు

కనిగిరి

చంద్రశేఖరా పురం రోడ్డు, 60 సంవత్సరాల నుంచి పూరిస్తున్నదే గాని ఒకనాటికీ దాని ముఖం చూచే వాడుదు లేదు. డెల్టా ప్రెసిడెంట్లకు మాగోడు ఏం తెలుస్తుంది లెండి!

కోట

మండిగ నరసయ్య 2 3/4 గజం కోరాకు 2 3/4 గ. వాయగుడ్డ పోటి తీసుకుంటె గాని యివ్వడం లేదు. అసలు బిల్లు యివ్వమన్నా గూడా ఇవ్వలేదు. పల్లెటూళ్ల వాళ్లకు యింకా ఎంత కుంభకోణం జరుగు తున్నదో?

తూర్పు కనుపూరు

గ్రామశక్తి జాతర 26, 27, 28 తేదీలలో జరుగును. ఈ క్షామ దినాల్లో యిది అవసరమా?

పొట్లపూడి

14 యికరాలు రెండవ కారు ఎండి పోతున్నది. ఒక్కతడి నీళ్ళిస్తే దరి పుట్లు పండుతుంది. అధికారు లెత్తితికి పిడబ్ల్యూడి వారు సాయపడ [illegible]

నెర్వపల్లి

పండిన గ్రామాల నుండి [illegible] గ్రామోద్యోగు [illegible] వారన్నూ పెట్టినారు. [illegible] బిక్షగాళ్లు గాని, గూరగాయ లమ్మువారు [illegible] ల పల్లెల నుండి [illegible] పళ్లు తీసుకొను వారు గాని [illegible] ధపడు తున్నారు.

కనుపర్తిపాడు

బండి పట్టాలు, యిరుసు కోసరం నేను చాలా [illegible] జాలుగా కోరి బాధ పడుతూన్నా నాకెందువల్ల యివ్వడం లేదో ప్రభుత్వం కొంచెం విచారిస్తే బాగుండును.

అతడు యుగంధరుడంత!

స్వార్థ రహిత హరిజన సేవకుడే శ్రీ పొట్టి శ్రీరాములు

- మహాత్మాగాంధి

"హరిజనులను దేవాలయముల లోనికి రానీయండి గాంధి మహాత్ముని ఉపవాస గండమును తప్పించండి"

అని అరుచుకుంటూ ఒక గుండు లాంటి నల్లటి మనిషి ఐదడుగుల పొడగరి - నెల్లూరు వీధుల వెంట పడి, పన్నెండు మాసాలుగా తిరుగుతూ వున్నాడు. మల్లు పంచల వారు 'హరిజన పిచ్చోడ' నుకున్న సమయాలు లేకపోలేదు. 'విప్లవ యువకులు' వెర్రి వాని క్రింద జమ కట్టిన దినాలూ లేకపోలేదు.

[illegible] ని ప్రతాప రుద్రుని రాజ్యరక్షను [illegible], ఆంధ్ర కీర్తి [illegible] యుగంధరుడై పాటి యున్నాడు. [illegible] - యీ ఆడంబర రహితుడు [illegible] 'హరిజన [illegible]' [illegible] సేటి దనుకయిల్లరు నెరుంగరైరి!

శేషం 11 పేజీలో

50 ఏళ్ళ క్రితం ఈ వారం

పార్వతమ్మకు పోటీ వద్దు!


దివంగత మాగుంట సుబ్బరామ రెడ్డి చేసిన ప్రజాసేవ, దాతృత్వం, ఆయనను అజాత శత్రువును చేసాయి. ప్రజల తరపున పోరాడతామని చెప్పుకొనే నక్సలైట్లు ఆయన్ను హత్య చేయడం పరమ దారుణ విషయం. ఆయన మరణం తరువాత ఒంగోలు పార్లమెంటు స్థానానికి ఆయన సతీమణి పేరును సిఫార్సు చేయడం సముచితమైన నిర్ణయం. ఆమె కూడా సుబ్బరామరెడ్డి వలె ఉదార హృదయురాలు, విద్యావంతురాలు, రాజకీయాలను అంతర్గతంగా జీర్ణించుకొన పట్టిన దిట్ట. ఒంగోలులో ఆమె గెలుపు పై సందేహాలే లేవు. కాని పార్వతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకొంటే బాగుంటుందని నా అభిప్రాయం. స్వంత ధనాన్ని వెచ్చించి నియోజక వర్గానికి ఎంతో సేవ చేసిన ఆ కుటుంబం పట్ల ప్రతిపక్ష పార్టీలు సైతం ఉదారత చూపిస్తే తమ గౌరవం నిలుపు కొంటారు. లేకుంటే వారికి ఎటూ ఓటమి తప్పదు.

నెల్లూరు -భట్టారం సావిత్రి

పోస్టల్ కాలనీలో కోతుల బెడద

నెల్లూరు పోస్టల్ కాలనీ వాసులను [illegible] రకరకాలుగా వేధిస్తున్నాయి. [illegible] చెట్లకు కాయలు వుంచడం లేదు. పువ్వులు [illegible] పోస్తున్నాయి. [illegible] ఆకు కూరలు, కాయ గూరలను ధ్వంసం [illegible] న్నాయి [illegible] ఇళ్లలో [illegible] వస్తువులు [illegible] కోతులు పట్టేన్న వీర విహారానికి అసలు కొంపలు మూసుకొని వేరే చోటుకు పోదామా అన్నంతగా కాలనీ వాసులు విసిగి పోయారు. మునిసిపాలిటీ వారు కాలనీ వాసుల పై దయ వుంచి వెంటనే కోతులను పట్టించాలి. ఎక్కడో పట్టిన కోతులను తీసుకొచ్చి కాలనీల్లో వదిలే పద్ధతికి స్వస్తి చెప్పమని మునిసిపల్ సిబ్బందికి మనవి.

-పోస్టల్ కాలనీ వాసులు



పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యుత్ కోత వద్దు!

మార్చి నెల విద్యార్థులకు పరీక్షలు జరిగే నెల అని ప్రభుత్వానికి తెలియంది కాదు. ఇప్పుడు ఏడవ తరగతి మొదలు డిగ్రీ వరకు అన్ని తరగతుల పరీక్షలు జరుగు తున్నాయి. రాత్రి వేళల్లో, వేకువ జామున విధిస్తున్న విద్యుత్ కోత వల్ల విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోత గూర్చి వర్ణించ నవసరం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల సంవత్సరాంతానికి కాని సిలబస్ పూర్తి కాలేదు. పరీక్షల సమయంలో శ్రద్ధగా చదువుదామంటే విద్యుత్ కోతతో దిక్కు తోచడం లేదు. విద్యుత్ కోత విషయమై జిల్లా కలెక్టర్లు తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఏప్రెల్ రెండవ వారం వరకైనా విద్యుత్ కోతను [illegible] యంత్రం, వేకువ జాము వేళల్లో లేకుండా చేయాలి.

నెల్లూరు -పి. విజయలక్ష్మి

బస్ షెల్టర్ కావాలి

మండల కేంద్రమైన [illegible] సాగరం [illegible] ప్రాంతంలో [illegible]

శేషం 11 పేజీలో

SUMMER BATCHES

ఇంగ్లీషు నేర్చుకొంటారా!
(Speaking & Writing)

చెప్పేది తెలుసు - కాని తిరిగి మాట్లాడేది రాదు
నేర్చుకోండి - తెలుసుకోండి - మాట్లాడండి
(కాలేజి [illegible] విద్యార్థులు [illegible])

లయోలా కాలేజి

Ph: 29292 20 [illegible]
[illegible] సెంటర్ - నెల్లూరు

ఓటుకు ఫోటో కార్డు వుండాలన్న నియమం లేదు!

ఏప్రెల్ 27 తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఫోటో గుర్తింపు కార్డులు అవసరం లేదని, ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటును సద్వినియోగ పరచు కోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు స్పష్టం చేశారు. ఫోటో గుర్తింపు కార్డుల కారణంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోవడంలో అభ్యంతరం పెట్టరని వివరించా రాయన. కలెక్టర్ చాంబర్‌లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికార్లు, మండల రెవిన్యూ అధికారులతో సమావేశమై ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించా రాయన. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దినం నుండి ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని, అధికార్లు సంసిద్ధంగా వుండి పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించాలని కోరారు. ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి, జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఒక్కొక్క కాపీని అంద జేయమని సూచించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికార్లు, పదోన్నతి పొందిన వుద్యోగులు వెంటనే విధులకు హాజరు కావాలని, ఎవరికీ సెలవులు మంజూరు చేయరని, సెలవుల్లో వున్న వారు కూడా వెంటనే తిరిగి రావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మొత్తం మీద 2309 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 400 బ్యాలెట్ బాక్సులు కొత్తగా కొనుగోలు చేస్తున్నారట. 27 తేది నుండి కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాలో మకాం చేస్తారు. గ్రామాల్లో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే బహిరంగ సభలు, ఎన్నికలు నిర్వహించే రోజున, ఓట్ల లెక్కింపు రోజు విధిగా వీడియో తీయించాలని అధికార్లను కలెక్టర్ ఆదేశాలిచ్చారు. అధికారు నియోజక వర్గాల వారీ వ్యూహాలు సిద్ధంగా వుంచు కోవాలని ప్రతి రోజూ సాయంత్రం ఏ రోజు కారోజు విషయాలను కలెక్టరేట్‌కు తెలియ జేయాలన్నారు.

త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా: కలెక్టర్

వేసవి కాలంలో మంచి నీటి ఎద్దడి నివారణకు గాను యుద్ధ ప్రాతిపదికన బోర్ల మరమ్మత్తులు, రక్షిత

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి!

మంచి నీటి పథకాల మోటార్ల రిపేర్లు వెంటనే చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు అధికార్లను ఆదేశించారు. 24 తేది సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీర్లతో కలెక్టర్ సమావేశ మయ్యారు. జిల్లాలో పంట నూర్పిళ్లు పూర్తయిన దృష్ట్యా పొలాలకు సాగు నీరు అవసరం వుండదని, అందువల్ల త్రాగునీటి కోసం డెల్టా ప్రాంతంలో వున్న గుంటలు, చెరువులను మంచి నీటితో నింపాలని సూచించారు. బోర్ల మరమ్మత్తులకు సర్పంచ్‌లు గ్రామ పంచాయితీల నిధులు వినియోగించ వచ్చని ఉత్తర్వులు జారీ చేశారట. మండల అభివృద్ధి అధికారి వద్ద అందుబాటులో వుండే బోర్ల విడి భాగాలు తీసుకొని, మరమ్మత్తులు చేయించా లన్నారు. రక్షిత మంచి నీటి పథకాలకు చెందిన విద్యుత్ మోటార్లు కాలిపోతే మూడు వేల రూపాయలు పంచాయితీ రాజ్ శాఖ నిధుల నుండి వినియోగించు కోవచ్చు. మేజర్ పంచాయితీలు బోర్ల మరమ్మత్తులకు వెయ్యి రూపాయలు, మైనర్ పంచాయితీలు ఐదు వందల రూపాయల వరకు ఖర్చు పెట్ట వచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. గ్రామ పంచాయితీలకు నిధులు లేకపోతే జవహర్ రోజ్‌గార్ యోజన నిధులు వినియోగించు కోమన్నారు. మునిసిపాలిటీ పరిధిలో బోర్ల మరమ్మత్తులకు గాను విడి భాగాలు అవసరమైతే రెవిన్యూ డివిజన్ అధికార్లకు వ్రాత పూర్వకంగా తెలియ పరిస్తే

పంచాయితీ రాజ్ శాఖ నుండి విడి భాగాలు ఇస్తారట. బోర్‌వెల్స్ కొత్తగా వేయవలసిన గ్రామాన్ని గుర్తించి నివేదిక పంపిస్తే వెంటనే బోర్లు మంజూరు చేస్తారట. ఈ సారి జిల్లాలోని నీటి సరఫరాకు ట్రాక్టర్లు గాక ఎడ్ల బండ్లు వుపయోగిస్తారు. సింటెక్స్ ట్యాంకులు ఈ బండ్ల పై పెట్టి పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యుల ద్వారా పంపిణీ చేయిస్తారు.

సణుగుడు

* సంజీవరెడ్డి గారి వీరావేశం

జమీన్‌రైతును కాంగ్రెస్ సభలకు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు పిలవ రాదని మహాఘనత వహించిన డిసిసి అధ్యక్ష మహాశయులు శ్రీశ్రీశ్రీ ఆనం సంజీవ రెడ్డి గారు హుకుం జారీ చేశారట. అది చాలక ఇటీవల జరిగిన రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో జమీన్‌రైతును ఎత్తి పొడిచారట. అలివైతే మమ్మల్ని అమాంతం నమిలి మ్రింగేసేంత ఆగ్రహంతో ఉడికి పోతున్నా రాయన. అక్కడక్కడా అదుపు తప్పి నోరు పారేసు కుంటున్నారు కూడా!

ఆయనకంత కోపం రావడానికి కారణం "అయ్యా, ఈ ఎన్నికల సమయంలోనైనా లేని ఓపిక తెచ్చుకొని పార్టీ కోసం పని చేయండి స్వామీ" అని విన్నవించడం. రెండు వారాల క్రితం జమీన్‌రైతులో చేసిన ఈ చిన్న వ్యాఖ్యకే అంత స్థిమితం కోల్పోయాడాయన; ఆయనకు కోపం తన్నుక వస్తే నష్టం ఎవరికి? తన కోపమే తన శత్రువన్న శతక పద్యం ఎప్పుడో చిన్ననాడు చదివి వుంటారు; ముదిమి మీద పడింది కదా - మర్చి పోవడం సహజం.

ఇటువంటి మతిమరుపు సంజీవ రెడ్డి గారికి చాలా విషయాలలోనే అక్కరకు వచ్చేస్తున్నది. లేకుంటే ఇందిరా భవన్ విషయంలో ఆయన అంకెలు జారీ చేయుట మేమిటి? ఆ భవనం కట్టేటప్పుడు తాను చేసిన ఆగం, సృష్టించిన న్యూసెన్స్, వాడిన అసభ్యకర భాష, పెట్టిన శాపనార్థాలలో ఏ ఒక్కటి గుర్తు వుండినా, ఆ భవనం లోపలకు అడుగు పెట్టేటప్పుడల్లా ఆయన మనసు గిల్టీనెస్‌తో గిలగిల లాడిపోవాలి. ఈ విషయంలో మతిమరుపు ఆయనకు పెద్ద వరం. "సంజీవ రెడ్డి గారూ, మీరు ఇందిరా

డోలేంద్ర

భవన్‌లోకి రావడానికి అర్హులు కారు" అని నిర్మొహమాటంగా చెప్ప గల్గిన వారు జిల్లా కాంగ్రెస్‌లో చాలా మంది వున్నారు; పోనీలే పెద్దవారు కదా అని వారంతా వదిలేయ బట్టి ఆయన పెత్తనం చలామణి అవుతున్నది కాని లేకుంటే చాలా సార్లు తలదించు కోవలసి వచ్చి వుండేది.

కాంగ్రెస్ పార్టీ తన తాత గారి ముల్లె అనుకుంటున్నారు ఆయన! వయస్సు పెద్దరికాన్ని గౌరవించి తన

కొరవ 7 పేజీలో

నెల్లూరు ఎమ్మార్వో ఆఫీసు నైట్ షిఫ్ట్‌లోనే నడుస్తూంది!

జిల్లాలోని తతిమా రెవిన్యూ కార్యాలయాల పని తీరుతో పోల్చి, నెల్లూరు ఎమ్మార్వో కార్యాలయం పని తీరు పోల్చి చూస్తే వెరైటీగా వుంటుంది. ఇక్కడ పగటి పూట పని చేసే సిబ్బంది బహు తక్కువగా వుంటారు; ఆఫీసుకు అధిపతియైన ఎమ్మార్వో గారు పగటి వేళల్లో వారానికి ఒక రోజు కూడా కనిపించరు. ఒకవేళ వున్నా సిఫార్సులతో వచ్చిన పెద్ద మనుషులతో తప్ప సామాన్య ప్రజలతో మాట్లాడరాయన. అందువల్ల ప్రజలు అవసరంతో ఎప్పుడు వెళ్లినా ఆయన గది తలుపులు మూసే వుంటాయి. చీకటి పడ్డాక ఏడు గంటల తరువాత తెరుచు కుంటాయవి అర్ధరాత్రి 12 గంటల వరకు ఎమ్మార్వో తన సీట్లో కూర్చొని సీరియస్‌గా పని చేస్తున్నట్లు కనిపిస్తారు. యథా రాజ తథా ప్రజా అన్నట్లు ఆర్ఐ గారూ అంతే; వివిధ రకాల అర్జీలు, సర్టిఫికెట్ల పై విధిగా ఆర్.ఐ. సంతకం కావాలి. కాని ఆయన్ను అడిగితే ఏసి నగర్‌లోని ఇంటి అడ్రస్ చెబుతారు. అక్కడకు వెళ్లినా పత్తా వుండరు. ఆయనతో ప్రజలు పడే పాట్లు చెప్పనలివి కాకుండా వున్నాయి. ఎమ్మార్వో, ఆర్ఐ సంతకాల కోసం కనీసం వారం పాటైనా వేచి వుండాల్సి వస్తున్నది. కార్యాలయం సూపరింటెండెంట్ మాత్రం బుద్ధిగా కుర్చీలో కూర్చొని పని చేస్తుంటారు కానీ ఎవరికీ సమాధానం చెప్పరు. చివరికి అక్కడ పని చేసే సిబ్బందికి ఏదైనా సందేహాలొచ్చినా సమాధానం చెప్పను పొరపాటున కూడా నోరు విప్పరాయె. పగలు ముఖ్య అధికారులెవరూ పగటి పూట దొరకరు కాబట్టి కార్యాలయం పగలు గాక రాత్రుల్లు పని చేస్తుందని అధికారులు ప్రకటిస్తే ప్రజలు రాత్రుల్లే కార్యాలయానికి వస్తారు. ప్రక్కనే వున్న యంగ్ అండ్ ఎనర్జటిక్ ఆర్డీవో గార్కి ఈ సంగతి తెలియకుండా వుంటుం దంటే నమ్మలేము. జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఇలా తయారైతే ఎట్లా? మార్చి, ఏప్రెల్ నెలల్లో విద్యార్థులకు వివిధ ఎంట్రెన్స్ పరీక్షల కోసం సర్టిఫికెట్లు అవసర మవుతాయి. ఎమ్మార్వో కార్యాలయంలో లేకుంటే వారి

నెల్లూరు సంగతులు

పగటి పూట తలుపుల బంద్ - రాత్రుళ్లు మాత్రం యమ బిజీ!

పాట్లు చెప్పనలివి కాదు. దీన్ని నివారించడం కోసం నెల్లూరుకు ఇద్దరు ఎమ్మార్వోలను నియమించి సర్టిఫికెట్లు సంతకాలు ఒకరికి, పనుల బాధ్యతలు మరొకరికి కేటాయిస్తే బాగుంటుందేమో- ఆలోచించండి కలెక్టర్ గారు!

రైల్వే యూజర్స్ అసోసియేషన్

నెల్లూరు జిల్లా రైల్వే యూజర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం 24 తేది ఆచారి వీధిలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ మీటింగు హాలులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా డి. వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా పి. పార్థసారథి, పి. జితేంద్ర నాథ్‌బాబు, కార్యదర్శిగా జి.వి.కె. బాబు, సహ కార్యదర్శిగా కె. బాల సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా వి. వెంకటేశ్వర రావులను ఎన్నుకొన్నారు.

మంత్రి గారి పేరు చెప్పేసరికి ఆఫీసర్లకు జ్వరం వచ్చేసింది!

అధికారంలో వుండే నేతల అనుచరుల మంటూ కొందరు వ్యక్తులు ప్రదర్శించిన రౌడీయిజానికి అధికారులు సైతం తలవంచి వెనుకకు మరలాల్సి వచ్చిన వైనమిది. దర్గామిట్టలోని నెల్లూరు క్లబ్‌కు చెందిన 52 అంకణాల స్థలాన్ని జనవరి 9 తేది మార్కెటింగ్ మంత్రి రమేష్ రెడ్డి అనుచరులమని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించి 15 గుడిసెలు వేసుకొన్నారు. ఈ విషయాన్ని క్లబ్ నిర్వాహకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తిరిగ్గా పోలీసులతో కలసి ఈ నెల 24 తేది గుడిసెలు తొలగించేందుకు వచ్చారు. రెండు గుడిసెలు పీకారో లేదో మంత్రి అనుచరులు ఇద్దరు పోలీసుల పై తిరగ బడ్డారు. వాస్తవంగా స్థలం ఎవరిదో తెలిసిన అధికారులు కూడా మంత్రి పేరు వినగానే హడలి పోయి గుడిసెలు తొలగించ కుండానే వెనుతిరిగి వచ్చేశారు. బాధ్యతా యుతమైన అధికారులు కూడా అంత భయపడితే ఎట్లా?

నెల్లూరు క్లబ్ దురాక్రమణల తొలగింపు సగంలోనే నిల్చిపోయింది!

ప్రజాసేవలో వేణుగోపాలుడు!

ఈ నెలారంభం నుండి నెల్లూరు టౌన్‌లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరి స్తుందనవచ్చు. సాయిబాబా ఉత్సవాలకు మహారాష్ట్ర నుండి పీఠాధిపతులు తరలి రాగా, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉత్సవాలకు కంచి స్వాములిద్దరూ వచ్చి వున్నారు. బాలాజీ నగర్‌లోని సీతారామ మందిరంలో ప్రస్తుతం కుర్తాళం స్వామి వారు బసచేసి వుండగా, వేణుగోపాల స్వామి ఆలయంలో ఉత్సవాలకు చిన్న జియ్యర్ స్వామి వస్తున్నారు. కళ్యాణ వేణుగోపాలునిగా పేరు గాంచిన ఈ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 తేది నుండి ఏప్రెల్ 9 తేది వరకు ఘనంగా చేస్తున్నట్లు పాలక వర్గం ఛైర్మన్ వివేకానంద రెడ్డి 28 తేది విలేకరుల సమావేశంలో వివరించారు. లక్ష రూపాయల వ్యయంతో భీమవరం వారి లైటింగ్, వెంపటి చిన సత్యం

కొరవ 8 పేజీలో

ఒంగోలులో పోటీ నామకార్థమే!

ఒంగోలు పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి మాగుంట పార్వతమ్మ పేరును తొలి జాబితాలోనే ప్రకటించింది అధిష్టాన వర్గం. ఈ సీటు విషయంలో తమకు ఎటువంటి తటపటాయింపు, రెండవ ఆలోచనలు లేవని ఈ నిర్ణయం ద్వారా తెలిపారన్న మాట. జిల్లాలో రాష్ట్ర కాంగ్రెస్‌లో కూడా ఆమె అభ్యర్థిత్వం పట్ల అనుకూలతే తప్ప, ప్రతికూలత వ్యక్తం కాలేదు. ఎక్కడా ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు. అందువల్ల నిర్ణయం సులభంగా జరిగి పోయింది.

శ్రీమతి పార్వతమ్మ గారిని నియోజక వర్గ ప్రజలకు పరిచయం చేసేందుకు ఈరోజు (29 తేది) సాయంత్రం ఒంగోలులో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లన్నీ భారీగా వున్నాయి. నెల్లూరు నుంచి వంద కార్లు, వందల సంఖ్యలో బస్సులు, లారీలు నిండా జనంతో బ్రహ్మాండమైన వూరేగింపుతో ఒంగోలు వెళ్తున్నారామె. ఐదేళ్ల క్రితం నామినేషన్ వేయడానికి మాగుంట సుబ్బరామ రెడ్డి గారు ఇదే తరహాలో ఒంగోలు వెళ్లారు. పార్వతమ్మ గారు రెండవ తేది నామినేషన్ దాఖలు చేస్తారు. ప్రచారం మాత్రం ఈ రోజు నుంచే మొదలైనట్లు లెక్క.

అయితే ఆమె ఈ ఎన్నికలో పెద్దగా ప్రచారం చేసుకోవలసి వుంటుందని భావించలేము. ఆమెతో పోటీకి ఎవరన్న విషయంలోనే ఉభయ తుందినారాయన. పత్రికలలో ఆయన సంకల్పానికి, కార్యక్రమాలకు చోటు ప్రచారం లభించింది. ఆయన ఉపన్యాసాలూ ఘాటుగా వుండినాయి. ఇవన్నీ పోటీ వుద్దేశ్యంతో చేసినవే. 1991 లో తనకు టిక్కెట్ నిరాకరింప బడిన తర్వాత ఆయన రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనడం ఇదే ప్రథమం; తెలుగు దేశం తరఫునైనా పోటీ

రాజమోహనరెడ్డి పిరికి వాడనిపించుకున్నాడు!

తెలుగు దేశం పార్టీలూ ఒక అవగాహనకు రాలేకున్నాయి. పోటీ పట్ల ఎవరూ ఉత్సాహం చూపడం లేదు. మేకపాటి రాజమోహన రెడ్డి గారు సైతం విరమించు కున్నట్లే వుంది. రాజకీయంగా ఆయన అనిర్ణయ వైఖరి, పిరికి తనాలను వ్యక్త పరచింది సంఘటన. దాదాపు మూడు నెలల నుంచి ఒంగోలులో పోటీ చేయాలనే వుద్దేశ్యంతో విస్తృతంగా తిరుగు చేసి తీరాలనే సంకల్పంతో ఇన్నేళ్ల తర్వాత వీధుల్లోకి వచ్చారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పోక్యం చేసు కున్నప్పటికీ అది జానకి రాం కక్షతోనే! ఒక స్థిర నిర్ణయంతో ముందుకు వచ్చిన వారు, ఎందుకు వూగిన లాటక లోనైనాడో అర్థం కాదు. ఓటమి భయమే ఆయన్ను రంగం నుంచి నిష్క్రమింప చేసినట్లు వుంది. ఓడిపోతామని భయపడి ఎన్నికలకు దూరంగా వెళ్లిపోయే వారు రాజకీయాలలో ఎప్పటికీ రాణించలేరు.

రాజమోహన రెడ్డి రెడీ అని వుంటే చంద్రబాబుకు క్యాండిడేట్ వెతుకులాట తప్పి వుండేది. ఇప్పుడాయన కాగడా పెట్టి వెతుకు తున్నారు; కాని కన్పించడం లేదు. హరికృష్ణ డేగా నారసింహా రెడ్డి గారి పేరు ప్రతిపాదించారట కాని, ఆయన ఆ ఛాయల్లోనే వుండరు. ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ కంభం విజయ రామిరెడ్డిని నిలబెట్టే ఆలోచన వుందట. అదీ వృధా ప్రయాసే!

లక్ష్మిపార్వతి పరిస్థితి కొంత నయం. ఒంగోలులో యాదవుల సంఖ్య అధికం కాబట్టి, వారికి మాగుంట సుబ్బరామ రెడ్డి గారికి సత్సంబంధాలు వుండేవి కావు కాబట్టి, తనకు ఛాన్సు ఇచ్చి చూడండి గెలుస్తానేమోనని ఒక యాదవ యువకుడు టిక్కెట్ అడిగాడు. ఆ మాత్రం మనిషి దొరకడం సంతోషించ దగిన విషయమే కదా?

తెలుగుదేశం అభ్యర్థి లేవరైనప్పటికీ, ఇక్కడ పోటీ నామకార్థమే. కాంగ్రెస్‌కు స్వతహాగానే జనంలో అనుకూలత వుంది; సుబ్బరామ రెడ్డి గారి మరణం పట్ల సానుభూతి ప్రభంజనం వీస్తుంది; ఆయన సతీమణిగా పార్వతమ్మ పట్ల జనంలో ఆసక్తి సహజం; నిజంగా గెలవాలనే పట్టుదలతో, అర్థ అంగ బలాలను సమీకరించుకొని బరిలోకి దిగే అభ్యర్థి లేవరూ లేరు. ఈ పరిస్థితులలో ఇక్కడ పోటీ నామకార్థంగానే వుంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

మార్పు అంటూ జరిగితే పట్రాయే అదృష్టవంతుడు!

నెల్లూరు స్థానమూ సిటింగ్ అభ్యర్థుల జాబితా నుంచి మిస్ అయ్యింది. కారణం తెలియదు. రెండవ జాబితాలో పరిశీలనకు రానున్నది. బహుశా ఈ రోజు (29 తేది) రాత్రి ఒక నిర్ణయం జరిగి పోవచ్చు. భద్రాచలం, పెద్దపల్లి, నాగర్ కర్నూలు వంటి రిజర్వుడు స్థానాలలో ఒక నిర్ణయం తీసుకొని, నెల్లూరును మాత్రం ఎందుకు పెండింగ్‌లో పెట్టారో తెలియదు.

సిటింగ్ ఏమ్పీ శ్రీమతి పద్మశ్రీ అభ్యర్థిత్వం పట్ల అరుంధతీయ వర్గాలలోనే విపరీతమైన వ్యతిరేకత వ్యక్త మౌతున్నది. ఆమె వివాహాన్ని ఢిల్లీ స్థాయిలో సమస్యగా ఎత్తి చూపుతున్నారు. సాంకేతికంగా కూడా ఆమె నామినేషన్ స్క్రూటినీలో ఎగిరి పోతుందని, అందువల్ల ఆమెకు టిక్కెట్ ఇవ్వడం అనవసరమని ఒక వాదం వుంది. పద్మశ్రీ మాత్రం చాలా నిబ్బరంగా వున్నారు. ఆరు నూరైనా, నూరు ఆరైనా తన టికెట్ తన దగ్గరకు నడిచి వస్తుందని ఆమె నమ్మకం. ఆమెలో అంత నిబ్బరానికి కారణం ఏమిటో తెలియదు. ఢిల్లీలో ఆమె తరఫున వకాల్తా పుచ్చుకొని మాట్లాడే అదృష్టం పడుతుందన దానికి అవకాశా లెక్కువగా వున్నాయి. ఓడిపోయిన ఎమ్మెల్యేలకు టిక్కెట్లివ్వరన్న ప్రచారం ఆచరణ సాధ్యం కాకపోవచ్చు. ఆ నియమం పెడితే ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలలో ఒక్క స్థానానికి అభ్యర్థి దొరకరు. అక్కడ ఓడి పోయిన వారు

పద్మశ్రీ మాత్రం చాలా నిబ్బరంగా వుంది!

వారెవరైనా వుండి వుండాలి.

ఆమెకు టిక్కెట్ రావడమంటూ జరిగితే ప్రచారానికి పూళ్లలోకి పోవడం తమ తరమౌతుందా అని తలపోసు కొంటున్నారు కాంగ్రెసు వాదులు. అంత ఘనతర చరిత్ర సృష్టించు కొన్నారామె.

మార్పు అనేది వుంటే మరెవరు? పట్రా ప్రకాశ రావుకు తప్ప, గెల్చిన వారెవ రున్నారు? అందువల్ల అది పెద్ద అభ్యంతరం కాకపోవచ్చు. మార్పు అంటూ జరిగితే - అది పట్రా ప్రకాశ రావు గానే వుంటుందని అంచనా.

కాంగ్రెస్ టిక్కెట్ కోసం మాజీ డిజిపి శ్రీ బాలకొండయ్య చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలోనే వున్నారాయ నిప్పుడు.

చంద్రబాబు తెలుగు దేశం ఈ సీటును సిపిఎంకు ఇచ్చి చేతులెత్తేసి చెప్పవచ్చు. సైకిల్ జెండాను మోసే ఉత్సాహం ఏ ఎమ్మెల్యేలోనూ లేదు. సిపిఎం పేరు చెప్పగానే వారు మహా సంతోష పడిపోయారు - శ్రమ తప్పిందని!

సిపిఎం అభ్యర్థి శ్రీ భానురాజు అనేది అందరికీ తెలిసిన సంగతే. ప్రతిసారీ పాప మాయనే బలి పశువు. నెల్లూరులో సిపిఎం గెలుస్తుందన్న కల ఎవరూ కనరు, కనలేరు. పోటీ కోసం పోటీయే తప్ప, శ్రమ పడడం వృధా. అక్షర దీపం వంటి జనచైతన్య కార్యక్రమాల ద్వారా సిపిఎం ఇప్పుడు చాలా గ్రామాలలో ప్రవేశం సంపాదించిందని, అందువల్ల గతంలో కంటే వారి పరిస్థితి మెరుగ్గా వుంది వచ్చునని భావిస్తున్నారు కాని, అది వట్టి భ్రమ. ఆ కార్యక్రమాలు వారికి ఒక్క వెయ్యి ఓట్లు కూడా అదనంగా తెచ్చి పెట్టలేవు.

లక్ష్మిపార్వతి తెలుగు దేశం ఇక్కడ పోటీ చేయడ మంటూ జరిగితే గూడూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ సునీల్ కుమార్ అభ్యర్థి అవుతారు. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఛాయిస్ అది. ఎస్సీ పుచ్చలపల్లి పెంచలయ్య పేరు చెప్పారట కాని, ప్రసన్న విన్పించు కున్నట్లు లేదు. ఆయన అలిగి మద్రాసు వెళ్లి పోయారట.

కొరవ 7 పేజీలో

చింతామోహాన్‌ను కాన్షీరాం కరుణించాల్సిందే!

సిట్టింగ్ మెంబర్ల తొలి జాబితా తయారీలో డాక్టర్ చింతామోహన్ పేరు చేటు చేసుకోలేదు. ఆయన్ను సందేహంలో, సందిగ్ధంలో, వూగిసలాటలో పెట్టారు ప్రధాన మంత్రి. నా టిక్కెట్ వరకు నాకు ఢోకా లేదు - నన్ను నమ్ముకున్న వారికి ఇప్పించడం కోసమే నా శక్తియుక్తులు వాడాలి అన్న అభిప్రాయంలో వుండి నారాయన. కాని పివి సామాన్యుడా - అసలునే ఎసరు పెట్టి కూర్చోనిస్తున్నారు.

తిరుపతి సీటుకు చింతామోహన్‌కు టిక్కెట్ ఇవ్వరాదని, ఉభయ జిల్లాలలోని పలువురు కాంగ్రెస్ వాదులు ఢిల్లీకి వర్తమానాలు పంపు తున్నారు. వారికి తన పట్ల అంత శత్రుత్వం ఏర్పడేటట్లు ఆయన ఎందుకు ప్రవర్తించారో అర్థం కాదు. పనల పెంచలయ్య, వరలవాత కృష్ణమూర్తి, చెంగారెడ్డి, మబ్బు రామిరెడ్డి, వగైరా వగైరాలంతా చింతా మోహన్‌కు విముఖులే. జనార్దన రెడ్డి గారికి కూడా ఆయన అభ్యర్థిత్వం సమ్మతం కాకపోవచ్చు.

పివి టిక్కెట్ ఇవ్వ దల్చుకొంటె నెల్లూరు, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ వాదుల

రెండు జిల్లాల కాంగ్రెస్ వాదులలో ఆయన పట్ల ఆగ్రహావేశాలు!

అభిప్రాయాలను బట్టి, తన నిర్ణయం మార్చు కొంటాడను కోవడం భ్రమే;

మొత్తం తమిళ నాడు పార్టీ శాఖే వద్దు వద్దని మొత్తుకున్నా కాంగ్రెస్‌ను తీసుక వెళ్లి జయలలితకు తాకట్టు పెట్టిన వారాయన. ఆయన ఇష్ట పడితే దేముడు అడ్డు వచ్చినా ఆగరు; ఇష్టపడ కుంటె దేముడు దిగి వచ్చినా ఆపలేరు.

ఇంతకూ చింతామోహన్ అభ్యర్థిత్వం పట్ల పివి ఇష్టపడు తున్నారా? లేదా? ఏమో ఎవరు చెప్పగలరు? బిఎస్‌పి అధినేత కాన్షీరాం కరుణిస్తేనే ఇప్పుడు చింతా మోహన్‌కు అవకాశం లభిస్తుంది. అయితే అది సాధ్యమా? బిఎస్‌పి కాంగ్రెస్‌ల మధ్య దేశంలో ఎక్కడా అవగాహన ఏర్పడ లేదు. పివి, కాన్షీరాంలు కలిసి మాట్లాడింది లేదు. తమతో రాజకీయ అవగాహన లేనప్పుడు కాన్షీరాం పివికి సిఫార్సు చేస్తారా? చింతా మోహన్ ఆయన్ను అందుకు ఒప్పించ గల్గితేనే ఏదైనా జరుగు తుంది. అంతే తప్ప తాను నేరుగా మాట్లాడి పివిని ఒప్పించ గల్గిన వాకచక్యం చనువు చింతా మోహన్‌లో ఇంకా మిగిలి వున్నాయని భావించలేము.

అసలాయన సంగతే తేలనప్పుడు, ఆయన స్థానంలో ఎవరు అని చర్చించడం వ్యర్థం. అయితే పలు రకాల పేర్లు ప్రచారంలో వున్నాయి. పనల పెంచలయ్య, డాక్టర్ జానకి దేవి అందులో ముఖ్యులు. వీరిద్దరూ జనార్దన రెడ్డి ప్రతిపాదకులే. ఓడిపోయిన ఎమ్మెల్యేలకు టిక్కెట్ రాదంటే పనల పెంచలయ్య పేరు పరిశీలనకే రాదు; డాక్టర్ జానకి దేవి అరుంధ తీయురాలు; పిచ్చాటూరు ఆమె స్వగ్రామం. నారాయణ స్వామి అనే మరొక పేరును చిత్తూరు జిల్లా నాయకులు ప్రతిపాదిస్తున్నారు.

చంద్రబాబు తెలుగు దేశానికి సంబంధించి డాక్టర్ కుతూహలమ్మ ఖాయమైనట్లు వినికిడి. ఆమె మాజీ కాంగ్రె సీయురాలే; కాని చంద్రబాబు వలలో పడ్డారు. లక్ష్మిపార్వతి తెలుగు దేశం తరఫున ముద్దు కృష్ణమ నాయుడు గారు తన అనుచరు డొకరిని నిలుపు తున్నారు.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థ సం చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ రాజరాజేశ్వరి కుంభాభిషేకం

దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో ఈ రోజు మహా కుంభాభిషేకం జరిగింది. కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీ జయేంద్ర, విజయేంద్ర సరస్వతి స్వాముల వారిద్దరూ కలిసి సంయుక్తంగా నిర్వహించిన వసంతోత్సవాలకూ ఈ రోజు స్వస్తి వాచకం పలికారు. గర్భ గుడిలో నూతన శ్రీ చక్రం ప్రతిష్ఠించారు. కొత్తగా నిర్మించిన రాజరాజేశ్వరి కల్యాణ వేదిక ప్రవేశోత్సవం జరిపారు.

గత పది రోజులుగా దేవాలయంలో ఇసకేస్తే రాలని జనం. ఎక్కడెక్కడి నుంచో, ఎవరెవరో, వేల సంఖ్యలో వచ్చి శంకరా చార్యులను సందర్శించి వెళ్లారు. తమిళ నాడు నుంచి ఎన్ని వందల వాహనాలు వచ్చాయో లెక్కే లేదు. ఎన్నికల్లో నిలబడ దలచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులూ తరలి వచ్చి, జయేంద్ర సరస్వతి ఆశీర్వచనం అందుకొని వెళ్లారు. శంకరాచార్యుల పట్ల తమిళులలో వున్న ఆ భక్తి భావం, గురుత్వం అబ్బుర మనిపించాయి.

దేవస్థానం ఛైర్మన్ శ్రీ కెవి రాఘవ రెడ్డికి ఈ పది రోజులూ సన్యాస వ్రతమే. అక్కడే తిని, అక్కడే పడుకొని, శంకరా చార్యులకు అమిత భక్తి శ్రద్ధలతో సేవలు చేశారు. కొత్త కళ్యాణ మండపం రాఘవ రెడ్డి దేవాలయ పెత్తనానికి సార్థకత చేకూర్చడంతో పాటు, శాశ్వతంగా గుర్తుంచు కొనేట్లు చేసింది. కుంభాభిషేకం సందర్భంగా ఈ రోజు దేవాలయానికి వచ్చిన వారందరికీ భోజనాలు పంచి పెట్టారు రాఘవ రెడ్డి.

5 నామినేషన్లు

ఎన్నికలకు నామినేషన్ల కార్యక్రమం 27 తేది ప్రారంభ మైంది. 29 తేది మధ్యాహ్నం వరకు నెల్లూరు స్థానానికి ఐదు నామినేషన్లు దాఖలైనాయి. బిజెపి అభ్యర్థి శ్రీ గద్దం లక్ష్మి నారాయణ, ఆయనకు ఇద్దరు డమ్మీలు నామినేషన్లు వేశారు. శ్రీ వెలిచర్ల వెంకట్రావు అనే స్వతంత్రుడు నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్లకు 3 తేది చివరి గడువు. 31, 1 తేదులు సెలవు దినాలు.

మండే ఎండలు

ఈ వేసవిలో ఎండలు మండి పోయే టట్లున్నాయి. మార్చి 20 తేది నుండి నెల్లూరు టౌన్‌లో గ్రీష్మ తాపాన్ని భరించడం దుర్భరంగా వుంది; పగటి పూట ముఖం బయట పెడితే కమిలి పోయేట్లుంది. సెగ గాలి విస్తున్నది. ఈ నెల 23 తేది నుండి 29 తేది వరకు టౌన్‌లో నమోదైన ఉష్ణోగ్రత (ఫారెన్ హీట్ డిగ్రీలలో) క్రింద ఇస్తున్నాం.

23 తేది	98.8
24 తేది	97.5
25 తేది	95.3
26 తేది	97.1
27 తేది	101.3
28 తేది	105.4
29 తేది	102.7

నాణ్యతకు సాటి లేరు - రుచికి పోలికే వుండదు!

కమ్మటి సుగంధ ద్రవ్యాల సువాసనలతో ఘుమఘుమ లాడే

నిర్మల డీలక్స్ వక్క పొడి

సరకు ఉన్నంత వరకు పాత ధరలకే యివ్వబడును.

డీలక్స్ వక్కపొడి ఇప్పుడు 20 పైసలతో తయారవుతున్నది.

పార్లమెంట్ ఎన్నికలు

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. పోలింగ్ సిబ్బంది శిక్షణ, బూతుల ఏర్పాట్లు, తదితరాలన్నీ రెడీ అయ్యాయి. జిల్లా మొత్తం మీద 17 లక్షల 89 వేల 314 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించు కోబోతున్నారు. దాదాపు 12 వేల మంది సిబ్బంది పోలింగ్ నిర్వహణలో పాల్గొంటారు.

250 గ్రామాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించారు. వాటిలో పోలీసు బందోబస్తు అధికంగా వుంటుంది.

ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ప్రకటించారు కలెక్టర్ డాక్టర్ డి. సాంబశివ రావు. కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అప్పుడే నెల్లూరు వచ్చేశారు. ఏ అభ్యర్థి ఎంతెంత ఖర్చు పెడుతున్నాడో గమనించి, వారు చెప్పే లెక్కల్లో ఆ ఖర్చు వుందో లేదో చూడడం పరిశీలకుల డ్యూటీ. అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు తదితరాలను వీడియో ఫిల్ము పైకి ఎక్కిస్తారట.

చెత్త నిర్మూలనా యజ్ఞం

నెల్లూరు టౌన్‌లో చెత్తా, చెదారం అన్నది కన్పడ కుండా చేయాలనే పట్టుదలతో కృషి ప్రారంభించారు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి. మునిసి పాలిటీకి వుండే ట్రాక్టర్లు చాలవు కాబట్టి, 40 ట్రాక్టర్లను 5 రోజుల పాటు బాడుగకు తీసుకొని నెలల తరబడి పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని ఒకేసారి ఎత్తి వేయిం చేస్తున్నారు. వారంలోగా టౌనంతా శుభ్రం చేసి, ఆ తర్వాత వున్న సిబ్బందితో టౌన్‌ను క్లీన్‌గా వుంచా లన్నది వివేకా సంకల్పం. వేకువన నాలుగు గంటలకే లేచి, వీధుల్లో చెత్త కుప్పల దగ్గర పని వాళ్లను పర్యవేక్షి స్తున్నాడు. ఆయన తమ ప్రక్కనే నిలబడి వీధులు చిమ్మ మనడం, కాలువలు క్లీన్ చేయ మంటుండంతో పారిశుద్ధ్య పని వారికి ప్రాణాంతకంగా వుంది. మునిసి పాలిటీలోని పాతిక వంతు శానిటరీ సిబ్బంది పోగ్గా తిరగడం తప్ప, ఎప్పుడూ పని చేసి ఎరుగరు. కొందరైతే జీతాలు తాము తీసుకొని, ఇటువంటి సందర్భాలలో పని చేయడానికి కూలీలను పెడు తుంటారట. పర్మినెంట్ ఉద్యోగులే కాదు - ఎన్ఎంఆర్‌లూ అంతే! ఇంత మతకు తేలి పోయి వున్న వారి చేత పని చేయించడం చిన్న విషయం కాదు. కొరడా పట్టైనా చేత పట్టుకొని ఆ సోమరి పోతుల వీపుల మీద వాట్లు పొడిస్తే తప్ప వారు కదలరు.

వివేకా పట్టుదల వల్ల పాత టౌన్ ఇప్పటికే చాలా వరకు శుభ్ర పడింది. చెత్తను వీధుల్లో పోయకుండా టౌనంతా కుండీలు ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. కేవలం మునిసి పాలిటీ కష్ట పడితే సమసి పోయే సమస్య కాదిది. ప్రజల సహకారమూ కావాలి. మిద్దె మీద నుంచి చేటలో చెత్తను వీధుల్లోకి విసిరేసే ఇల్లాళ్లు మనలో చాలా మంది వున్నారు. వారిలో మార్పు వస్తే తప్ప, మునిసి పాలిటీ కృషి ఫలించదు.

మద్రాసులో ఇటీవల ఒక స్వచ్ఛంద సంఘం ఒక వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టింది. వారు కొన్ని వీధులు ఎంపిక చేసి, ఇంటికొక ప్లాస్టిక్ బిన్ సరఫరా చేశారు. ఇళ్లల్లోని వారు చెత్తను అందులో పోసి పెట్టుకోవాలి. వారానికొక రోజు నిర్ణీత సమయంలో మునిసిపల్ వాహనం వచ్చి ఆ బిన్‌లలోని చెత్తనంతా తీసుక వెళ్తుంది. దీని వల్ల అసలు చెత్తా చెదారం వీధుల్లోకి రాకుండా చూడ గలగడమే కాకుండా; మునిసిపల్ సిబ్బంది ప్రతి రోజూ వీధుల్లో చెత్త ఎత్తే పని లేకుండా, వారాని కొకసారి మాత్రమే పని చేసే వసతి ఏర్పడింది. దానివల్ల వున్న సిబ్బందిని సమర్థ వంతంగా వినియోగించు కోగల్గు తున్నారు. నెల్లూరులో కూడా ఏదో ఒక కీలక ప్రాంతంలో ఇటువంటి ప్రయోగం చేసి చూడడం బాగుం టుందేమో!

వివేకానంద రెడ్డి మునిసిపల్ ఛైర్మన్ అయ్యి ఈ రోజుతో (29 తేది) సరిగ్గా ఒక సంవత్సరం. ఈ ఏడాదిలో ఆయన ఛైర్మన్‌గా చేసింది, చెప్పుకో దగింది ఏమీ లేదు. ఇదే తొలి ప్రశంసనీయ కార్యక్రమం. వుంటే సమయమంతా కౌన్సిలర్ల బెదరింపులకు, బ్లాక్ మెయిల్లకు పై ఎత్తులు వేయడంతోనే సరిపోయింది. కాంగ్రెస్ కౌన్సిలర్లూ ఇప్పటికీ దారికి వచ్చినట్లు లేరు. ఇకనైనా వారి మానాన వారిని వదిలేసి, జనానికి వుపయోగ పడే పనులు చేపడితే, నెల్లూరు పౌరులు సంతోషిస్తారు; సమర్థిస్తారు; మద్దతూ ఇస్తారు.

వివేకాకు ఫస్ట్ యానివర్సరీ గుడ్ విషెస్!

పెద్దాస్పత్రిలో ఎయిడ్స్ రోగి

నెల్లూరు పెద్దాస్పత్రిలో ఎయిడ్స్ సోకిన రోగి ఒకామెను గుర్తించారు. కసాది పాళెంకు చెందిన సీతమ్మ అనే మహిళ కత్తి పోట్లకు గురై ఆస్పత్రిలో చేరింది. ఆమెకు ఆపరేషన్ అవసరమై, రక్త పరీక్షలు నిర్వహించి చూసే సరికి ఎయిడ్స్ వున్నట్లు తేలిందట. ఆ వార్త పొక్కడంతో ఆస్పత్రిలోని మిగతా రోగులు భయపడి మంచాలు వదిలేసి వెళ్లిపోయారు. కొత్తగా వచ్చే రోగుల సంఖ్య తగ్గి పోయింది. సీతమ్మ వ్యభిచారిణి అట. ఆమెనిప్పుడు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో వుంచారు. ఆమె సంపర్కం ద్వారా ఇంకెంత మందిలో ఈ ప్రాణాంతక ఎయిడ్స్ వ్యాధి వ్యాపించి వుందో మరి!

ఆ మధ్య నెల్లూరులోని ఒక పెద్ద ప్రైవేటు ఆస్పత్రిలోనూ ఎయిడ్స్ సోకిన మహిళను ఒకరిని గుర్తించారు. గౌరవనీయ కుటుంబానికి చెందిన ఆమెకు ఎప్పుడో ఏదో ఆపరేషన్ చేసి, గూడూరుకు చెందిన ఒక రిక్షా కార్మికుడి నుంచి రక్తం సేకరించి, ఎక్కించారట. సరైన రక్త పరీక్ష జరప కుండా రక్త మార్పిడి చేయడంతో పాపమా మహిళ జీవితం బుగ్గి పాలై పోయింది.

ఇటువంటి అభాగ్యు లింకెంత మంది వున్నారో మన మధ్య. వ్యభిచారం మానేసి, రక్త మార్పిడి సమయాలలో తగు జాగ్రత్తలు తీసు కోకుంటే జీవితాలు నాశనమై పోతాయి.

టౌన్ బస్ అరాచకానికి మరో ఇద్దరు బలి

నెల్లూరులో టౌన్ బస్సుల అరాచకం ఏ మాత్రం అదుపు కావడం లేదు. 25 తేది సాయంత్రం 4 టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర ఒక టౌన్ బస్ ఇద్దరు సైకిలిస్టులను గుద్ది, చంపేసింది. మురళీ కృష్ణ స్వీట్ స్టాల్‌లో పని చేసే సుబ్బయ్య అనే యువకుడు తన స్నేహితుడితో కలిసి సైకిల్ పై వెళ్తుండ నాడట. కూడలిలో బస్ డ్రైవరు కళ్లు మూసుకొని, వాయు వేగ, మనో వేగాలతో మరొక బస్సు ఓవర్ టేక్ చేయబోతూ

కొరవ 7 పేజీ

ఆంధ్రప్రదేశ్‌లో నెంబర్ 1 సిమెంట్

ప్రియా 53 గోల్డ్



మెగా సిమెంట్

భారీ కట్టడాలకు వాడతగిన స్పీడ్ సిమెంట్

• ఇది ప్రియదర్శిని సిమెంట్ ఉత్పాదన . . .



మునిసిపాలిటీ [illegible] చెత్త నిర్మూలన కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆనం వివేకానంద[illegible]

సణుగుడు

4 పేజీ తరువాయి

కలంకరింప జేసిన డిసిసి అధ్యక్ష పదవీ కిరీటం ద్వారా ఆ పార్టీ పై తనకు సర్వాధికారాలూ సంప్రాప్తించినట్లు ఫీలై పోతున్నారు. ఆ కిరీటం ఈ రోజు జిల్లాలోని కోటీశ్వరుల జాబితాలో తనను చేర్చి వుండవచ్చు; ఆ కిరీటం తనకు, తన కుటుంబానికి కోట్ల రూపాయల కాంట్రాక్టులు, దొంగ బిల్లులు, ఎయిర్ కండిషన్డ్ బెన్ కార్లు సముపార్జించి పెట్టి వుండవచ్చు; ప్రతి ఎన్నికనూ ఒక కాసుల గనిగా మార్చుకొనే విద్యా ప్రదర్శనకు ఈ పదవి తనకవకాశం ఇచ్చి వుండవచ్చు;

ఆ పదవి ద్వారా వచ్చిన సంపదకు, కార్లకు, ఇళ్లకు ఆయన హక్కు దారుడైతే కావచ్చు కాని, కాంగ్రెస్ పేరుతో అంక్షలు విధించే హక్కు ఆయనకు లేదు ఎప్పుడైనా ఆత్మ పరిశీలన చేసుకో గలిగితే- ఊరు పట్టక వ్రేలాడడం తప్ప తనకింత భాగ్యాన్ని, భోగాన్ని సంక్రమింప జేసిన పార్టీకి, వ్యక్తులకు తాను తిరిగి చేసిం దేమిటని ప్రశ్నించు కోగలిగితే సంజీవ రెడ్డి గారి ప్రవర్తన, మాట తీరు ఇట్లా వుండవు.

జమీన్‌రైతును కాంగ్రెస్ సభలకు నిషేధించే నైతిక స్థైర్యాన్ని ఆయన నటించ గలగడం నిజంగా విడ్డూరం. జమీన్‌రైతుకు, కాంగ్రెస్‌కు గల అనుబంధం - సంజీవ రెడ్డి గారికి ఆ పార్టీకి గల వ్యాపార లావాదేవీ వంటిది కాదు. అరున్నర దశాబ్దాల సుదీర్ఘ సాహచర్యంలో, ఒక్క క్షణం కూడా విడిపోని భావాను బంధమది; అంకిత తత్వమది. సంజీవ రెడ్డి గారి వంటి రాజకీయ వ్యాపారులు, అవకాశ వాదులు తెంచి వేయదల్చుకొంటే తెగి పోయేంత బలహీనమైనది కూడా కాదు.

సంజీవ రెడ్డి గారూ - మిమ్మల్ని, మీ వయస్సును గౌరవించే సంస్కారం మా కింకా మిగిలే వుంది. అయితే గౌరవం ఇచ్చి పుచ్చు కున్నప్పుడే విలువ. ఉడత ఊపులకు, వెర్రి కేకలకు బెదరిపోయే పిరికితనం మాలో లేదు; బెదరించి, భయపెట్టి ఏదో చేయాలను కుంటే తర్వాత వాలుక కరుచు కోవలసి వస్తుంది!

పద్మశ్రీ

5 పేజీ తరువాయి

అయితే లక్ష్మీపార్వతి ఈ స్థానాన్ని బిఎస్‌పికి కేటాయించ నున్నదని చెప్తున్నారు. ఆ పార్టీ తరఫున శ్రీ కత్తి పద్మారావు ఇక్కడ పోటీకి సంకల్పించి వున్నారు. అయితే నెల్లూరా, బాపట్లా అన్నది ఆయనింకా తేల్చుకోలేదట.

బిజెపి గడ్డం లక్ష్మీ నారాయణే; కానీ - జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డికి, ఇతరులకు పెద్ద రగడ జరుగు తున్నది. కాంగ్రెస్ స్టైయిల్‌లో వారూ ఒక జనస్మృతి సమావేశం జరిపారు.

ఏవి పార్టీలు పోటీలో వుంటాయి, అభ్యర్థు లెవరు అన్న సంగతి తేలితే కాని, ఎన్నికల చిత్రం స్పష్టంగా కనిపించదు. అప్పటి వరకు అంచనాలు, ఊహాలు వ్యర్థం.

ఆంధ్ర పెద్దలు

మొదటి పేజీ తరువాయి

వుండడంతో టిక్కెట్లు కోరే వారి సంఖ్య అపరిమితంగా వుంది. రాజకీయంగా తెరమరుగై పోయిన నాదెండ్ల భాస్కర రావు, భవనం వెంకట్రాం వంటి వారు సైతం టిక్కెట్లకు ఎగబడ డానికి అదే కారణం. గుంటూరు, బాపట్ల, [illegible] పట్టణం, హైదరాబాదు, సికిందరాబా[illegible] వంటి చోట్ల ప్రముఖ నాయకుల పత్తిడి అధికంగా వుంది. ఇప్పట్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే సూచనలే లేవు కాబట్టి, పార్లమెంటుకు వెళ్లడం శ్రేయస్కరం అన్న ఆలోచనలో వున్నారు నాయకులు. [illegible] శాసన సభ్యత్వానికి రాజీనామా [illegible] మరీ, కర్నూలు సీటు విషయంలో తన ఆగర్భ శత్రువు కెఇ కృష్ణమూర్తితో కోట్ల విజయ భాస్కర రెడ్డి రాజీ పడడానికి కారణం అదే!

వద్దు బాబోయ్

మొదటి పేజీ తరువాయి

వేయవచ్చని చంద్రబాబు నెత్తి నోరు బాదుకొంటున్నా, ఎమ్మెల్యేలు విన్పించు కోవడం లేదు. తమ పార్టీ పని అయిపోయిందని, రేపు అన్నది వుంటే అది లక్ష్మీపార్వతిదేననే స్థిరాభిప్రాయంలో వున్నారు వారు.

వారింతగా నిరాశ, నిస్పృహలకు లోను కావడానికి కారణం - చంద్రబాబు ఎన్‌టిఆర్ ద్రోహి అన్న నినాదాలు జనంలో స్పష్టంగా వ్యక్తం కావడం. ఎక్కడికి వెళ్లినా వారు ఈ మాటలే వింటుండంతో, చంద్రబాబు చెప్పే తియ్యటి కబుర్లను చెవి కెక్కించు కోలేక పోతున్నారు.

ఈ సంకటం నుంచి బయట పడడమెట్లా అని దిగులు పడుతూ వుంటే, ఇంకొక ప్రక్క హరికృష్ణ చంద్రబాబుకు రాత్రుళ్లు నిద్రపట్టని పరిస్థితి కల్పిస్తున్నాడు. ఆయనది ఉలిపి కట్టె ధోరణి; ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువ. చీటికి మాటికి అలిగి కూర్చుంటాడు. సమైక్యంగా పని చేసి, పార్టీని గట్టెక్కిం చడమెట్లా అన్న ధోరణిలో కాక, తన మాట నెగ్గాలి అన్న పంతంతో, మూర్ఖత్వంతో అభ్యర్థుల జాబితా ఒకటి చేత పట్టుకొని అలజడి సృష్టిస్తున్నారు హరికృష్ణ.

ఈ ఎన్నికల నెల రోజులూ చంద్రబాబు, లక్ష్మీపార్వతిల సంవాదం వీధుల్లో మారి తరించే భాగ్యం మాత్రం ఆంధ్ర ఓటరుకు లభిస్తున్నది. ఎంత అదృష్టం?

నెల్లూరు ముచ్చట్లు

8 పేజీ తరువాయి

ఈ ప్రైవేట్ బస్సు డ్రైవర్ల దౌర్జన్యం చేశాడట. దారినపోయే జనం ఆ దారుణానికి చలించి పోయి ఆ బస్సు నిలిపి తగల బెట్టబోయారు. అయితే స్టేషన్ ప్రక్కనే వుండడంతో పోలీసులు సకాలంలో వచ్చి, జనాన్ని తరిమేశారు.

టౌన్ బస్‌ల అరాచక[illegible] అదుపుకు సత్వరం ఏదో ఒక నిర్ణయం తీసు కోవలసి వుంది. ఈ మృత్యు శకటాలిట్లా రోడ్ల పై తిరిగే వారిని చంపు కొంటూ పోతా వుంటే, యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆగం చేసి, ఆ తర్వాత వదిలేయడం ద్వారా కాలయాపన చేయడం అన్యాయం. ఓవర్ స్పీడును, ఓవర్ టేకింగ్‌లను నివారించ గల్గితే చాలా వరకు సమస్య తొలుగు తుంది. కాని బస్ డ్రైవర్లు స్టాపింగ్‌లలో ఒకరి కొకరు పోటీ పడి, ఒక బస్‌కు మరొక బస్‌ను అడ్డం పెడుతూ ఆడు కొంటూంటె ట్రాఫిక్ పోలీసులు చూస్తూ వినోది స్తుంటారు. అటువంటి దుందుడుకు తనానికి పాల్పడే డ్రైవర్లను అక్కడి కక్కడే శిక్షించి, బస్‌లను కొంత కాలం తిరగ కుండా నిలిపి వేసే అధికారం పోలీసుకు కల్పిస్తే తప్ప, డ్రైవర్లను అదుపు చేయడం అలవి కాదు.

కన్న కూతుర్ని చంపిన కసాయి తండ్రి

లీలా మహల్ దగ్గర తోపుడు బండి పై కిల్లీ బంకు నడుపుకొనే నిరుపేద ముస్లిం యువతి - జమీలాను - ఆమె కన్న తండ్రే అత్యంత కిరాతకంగా చంపి, శవాన్ని పూడ్చి పెట్టేశాడు.

ఆ నీచుడి పేరు రహంతుల్లా అట; త్రాగుబోతు; వాడు ఇల్లు పట్టకుండా తిరుగు తుంటే, పాపమా యువతి బండి ద్వారా వచ్చే ఆదాయంతో తన ఇద్దరి తమ్ముళ్లను కూడా పోషిస్తుంటేదట. ఆ నీచుడు ఆమెను తరచు డబ్బు కోసం వేధించే వాడట. రోడ్డునే కొట్టి, బండిలో వుండే డబ్బులు పెరుక్కొని పోయే వాడట. ఆమె పైస పైస కూడబెట్టి కొంత డబ్బు బ్యాంకులో వేసుకొన్నదని తెలిసి, దాన్ని తనకిమ్మని దౌర్జన్యం చేసే వాడట. అదే ప్రకారం 19 తేది రాత్రి ఆమెను కొట్టడంతో తగలరాని చోట తగిలి పాపమా అభాగ్యురాలు కన్ను మూసింది. దానితో వాడు శవాన్ని గుట్టు చప్పుడు కాకుండా పూడ్చేశాడు. అయితే చుట్టు ప్రక్కల వారికి అనుమానం వచ్చి, పోలీసుకు ఫిర్యాదు చేయడంతో, శవాన్ని వెలికి తీసి, పోస్టు మార్టం జరిపించారు. ఆ నీచుడ్ని అరెస్టు చేశారు.

కొత్త డిపిఆర్‌ఓ

నెల్లూరు డిపిఆర్‌ఓ శ్రీమతి స్వర్ణలత ప్రమోషన్ పై హైదరాబాదుకు వెళ్లారు. ఆమె స్థానంలో కావలి డిఎల్‌పిఆర్‌ఓ శ్రీ వెంకట రత్నంను ప్రమోషన్ పై ఇక్కడ నియమించారు.

కొత్త ఎస్‌బి సిఐ

నెల్లూరు స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ వెంకట రెడ్డి డిఎస్‌పిగా ప్రమోషన్ పొంది హైదరాబాదుకు బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాళెం నుంచి శ్రీ బాలిరెడ్డిని ఇక్కడ నియమించారు.

వెంకటరెడ్డి గారు అత్యంత నిజాయితీ పరుడైన పోలీసు అధికారి; సాత్వికుడు. పోలీసు శాఖలో ఇటువంటి అధికారు లుండడం అరుదు.

బలాదిలేహ్యం
నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధుల పై పని చేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి, బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ. 45/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.
జనార్ధన ఆయుర్వేద ఫార్మసి
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002.

31.3.96 శుభ ప్రారంభం ఉదయం 9.30 గం.
నేతాజీ ఫిజియో థెరపీ అండ్ పెయిన్ రిలీఫ్ సెంటర్
ప్రారంభకులు: డాక్టర్ ఎస్. చంద్రశేఖర రెడ్డి, ఎం.డి.
Rtd. డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్,
ఎక్స్ మెడికల్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్, నెల్లూరు
నేతాజి మాస్టర్ హెల్త్ చెకప్
ప్రారంభకులు: శ్రీ వై.జి. శంకర్
జనరల్ మేనేజరు, పినాకిని గ్రామీణ బ్యాంకు, నెల్లూరు
అందరికి ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం
నేతాజి మెడికల్ సర్వీసెస్
16/1043, రాఘవ నని కాంప్లెక్స్ ఎదురుగా
వాగతోట, నెల్లూరు. ఫోన్: 24042

స్త్రీల టానిక్
లోధ్ర
బాధారహిత ఆరోగ్యమును స్త్రీలకు 90 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.
స్త్రీలకు కలుగు అకాల బహిష్టు, ముట్టుకుట్టు, ఋతురక్తం ఎక్కువ తక్కువగా పోవుట, నడుము నొప్పి, సంతానహీనత, గర్భకాలపు జబ్బులకు
ఉచిత వైద్య సలహా కొఱకై ఈ ప్రక్క చిరునామాతో సంప్రదించండి



తయారుచేయువారు:
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు - 600 014.
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు వీధి[illegible]
విజయవాడ - 1 - [illegible]

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

బృందం నృత్య ప్రదర్శన, మదరాసు, కెరళ వారి సాంస్కృతిక కార్యక్రమాలు ఈసారి ప్రత్యేక ఆకర్షణలు. 80 వేలతో ప్రజల రాపార్తి తీర్చను 2 ట్యాంకర్లు అలాయి. యాజమాన్యం తరఫున ప్రతిరోజూ టౌనంతా త్రిప్పుతారట. బాలాజీ నగర్‌లో మునిసిపల్ స్కూల్ కోసం 11 లక్షల విలువైన 124 అంకణాల స్థలం; 5 లక్షల విలువ చేసే మరో 90 అంకణాల స్థలం ఆట స్థలానికి ఇస్తున్నారు. కస్తూరి దేవి విద్యాలయం ముందున్న తులసీ వనం స్థలంలో రోడ్డుకు ముందు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తారట. రామలింగా పురం పితబ్ధాది ఆఫీసు వెనుక వున్న 3.25 ఎకరాల దేవస్థానం స్థలంలో 5 లక్షల వ్యయంతో రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలుని దేవస్థానం నిర్మాణంతో పాటు, అక్కడే మధ్య తరగతి కుటుంబాలకు అనువుగా వుండేందుకు 4 లక్షలతో ఒక కల్యాణ మండపం నిర్మించ నున్నట్లు వివేకా వివరించారు. మూలాపేటలోని ఎస్.వి.జి.ఎస్. కళాశాలను ఆనం వెంకన్న నగర్‌లోనికి తరలించి డిఎస్‌సి కంప్యూటర్ కోర్సు, హార్టికల్చర్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలియ జేశారు. ఈసారి వేణుగోపాలుని అలంకార కార్యక్రమాలు సాయంత్రం 7 గంటలకే పూర్తి చేసి ఇల దర్శనార్థం రెడీగా వుంచు తున్నట్లు వివేకానంద రెడ్డి చెప్పారు.

లక్ష్మీపార్వతి స్త్రీ జాతికి మచ్చ తెచ్చింది

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఆరవ జిల్లా మహాసభ 24 తేది టౌన్‌హాల్‌లో జరిగింది. రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు, ఎమ్మెల్యే పుతుంబాక భారతి ఈ సభలో మాట్లాడుతూ లక్ష్మీపార్వతి పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోనే గాక దేశం మొత్తం మీద కాంగ్రెసేతర పక్షాల నాయకునిగా ఎన్టీ రామారావు పేరు గాంచారు. అటువంటి గొప్ప మనిషి స్థాపించిన పార్టీని ముక్కలు చేసి, ఎన్టీఆర్‌ను రాజకీయ పతనం గావించి చివరికి ఆయన మరణానికి కారణమైన లక్ష్మీపార్వతి స్త్రీ జాతికి తీరని మచ్చ తెచ్చారని అప్పుడు భర్తను కోల్పోయిన అనాధ నంటూ పార్లమెంటు ఎన్నికల్లో మహిళల ముందు కొస్తున్నది. ఆమె కుటిల పన్నాగాన్ని మహిళలు జాగ్రత్తమై ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారామె. లక్ష్మీపార్వతికి పట్టం కడితే రాష్ట్రం అధోగతి పాలవు తుందని భారతి హెచ్చరించారు. మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఎ. మన్మోహిని, అల్లూరు ఎమ్మెల్యే జక్కా వెంకయ్య, జిల్లా మహిళా సంఘం నాయకురాళ్లు జక్కా శేషమ్మ, ఉషారాణి, రెహనా బేగం సమావేశంలో ప్రసంగించారు.

డాక్టర్ జెట్టి శేషారెడ్డికి రామిరెడ్డి పురస్కారం!

నెల్లూరు సాహిత్య సదస్సు యాజమాన్యాన టౌన్ హాల్‌లో 17 తేది వదాన్య శేఖర తిక్కవరపు రామిరెడ్డి 105 వ జయంతి మహోత్సవం జరిగింది. కలెక్టర్ జిల్లా జడ్జి కె.పి. నారాయణ రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. తిక్కవరపు రామిరెడ్డి గారి ఔదార్యంతో అభివృద్ధి లోకి వచ్చిన సంస్థలు, సేవా సంఘాలు అనేకం నేటికీ చక్కగా తమ పనులు కొనసాగిస్తున్నాయని; సమాజ సేవలో నిమగ్నమైన వారికి సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న వారికి రామిరెడ్డి శ్రీరామ రక్షలాగా సహాయం అందించే వారని చెప్పారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారు. రామచంద్రా రెడ్డి హాస్పిటల్ కార్యనిర్వాహణా దక్షులు డాక్టర్ జెట్టి శేషారెడ్డికి రామిరెడ్డి గారి జయంతి పురస్కారమిచ్చి సత్కరించారు. బెజవాడ లక్ష్మీకాంతమ్మ స్మృత్యంక పురస్కారాన్ని హైదరాబాదు రచయిత్రి సి. వేదవతికి అందించారు. దామరమడుగు జెడ్పీ హైస్కూల్ సీనియర్ తెలుగు పండిట్ ఈమని వెంకట కృష్ణయ్య రచించిన నిర్వచన సంగ్రహ రామాయణం ఆంధ్ర పద్యకావ్యాన్ని ఆవిష్కరించి కవిని దుశ్శాలువతో సత్కరించారు. సభారంభంలో జయంతి సంఘం పక్షాన జెవి రెడ్డి స్వాగతం పలుకగా, గోసుకొండ వెంకట సుబ్బయ్య చివరన వందనాలు చెప్పారు.

అనుకొన్న అభివృద్ధి సాధించలేకపోయా: వివేకా

మునిసిపల్ ఛైర్మన్‌గా ఆనం వివేకానంద రెడ్డి సంవత్సర కాలం విజయ వంతంగా పూర్తి చేసిన సందర్భంగా నెల్లూరు క్లాత్ మర్చంట్స్ సంఘం సన్మాన సభ ఏర్పాటు చేశారు. 23 తేది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సభను పుట్టా బలరామి రెడ్డి అధ్యక్షించి మాట్లాడారు. మునిసిపల్ అధికారుల్లో అవినీతి, నిర్లక్ష్యాన్ని అంత మొందించేందుకు అవిశ్రాంతంగా పోరాటాన్ని కొనసాగించాలని ఆయన వివేకానంద రెడ్డికి సలహా యిచ్చారు. ముఖ్య అతిథి వర్ధమాన సమాజం అధ్యక్షులు శ్రీ పి.వి. రమణా రెడ్డి మాట్లాడుతూ మునిసిపల్ పరిపాలనా వ్యవహారాల్లో వివేకా దిట్టని ప్రశంసించారు. సన్మానంతరం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ మునిసిపాలిటీలో తాను అనుకొన్న అభివృద్ధిని సాధించలేక పోయానని, సరియైన యంత్రాంగం లేక పోవడం, ప్రభుత్వ నిధుల కొరతే దీనికి కారణ మన్నారు. క్లాత్ మర్చంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ రావు, సి.హెచ్. నాగేశ్వర రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిలర్లు విజయ కుమార్, ఆర్. సుబ్బలక్ష్మి, షేక్ షఫీ పాల్గొన్నారు.

జడ్పీకి విడుదలైన నిధులు బాకీలకే సరిపోయాయి!

జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌గా డాక్టర్ నాగభూషణమ్మ పదవీ బాధ్యతలు చేపట్టి యేడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని 25 తేది పత్రికల వారితో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 1995 - 96 సంవత్సరానికి జవహర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద కోటి 50 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయగా, వాటిని వివిధ బాకీల క్రింద చెల్లించినట్లు చెప్పారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో విడుదల కానున్న జవహర్ రోజ్‌గార్ యోజన నిధులలో 50 శాతం బాకీలు చెల్లించేందుకు, మిగిలిన 50 శాతం కొత్త పనులకు వాడుతామని తెలిపారామె. కనీస అవసరాల కార్యక్రమం ద్వారా షెడ్యూల్ కులాల కాలనీలలో రక్షిత మంచి నీటి పథకాల కోసం నెల్లూరు డివిజన్‌లో 30 పనులకు 26 లక్షలు, గూడూరు డివిజన్‌లో 41 పనులకు 35 లక్షలు, కావలి డివిజన్‌లో 20 పనులకు 23 లక్షలు, ఆత్మకూరు డివిజన్‌లో 21 పనులకు 22.75 లక్షలు మంజూరు చేసారట. గ్రామీణ రహదారుల పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో బస్సులు నడిచే రహదారుల మరమ్మత్తులకు కోటి 9 లక్షలు వినియో గించినట్లు వివరించారు. వచ్చే సంవత్సరం నుండి 10 తరగతిలో మొదటి 3 ర్యాంకులు పొందిన విద్యార్థులకు రోలింగ్ షీల్డు, ప్రశంసా పత్రాలతో పాటు రూ. 1,116 లు బహుమతి ప్రదానం చేసి, ఆ స్కూలు ప్రధానో పాధ్యాయుడ్ని సన్మానిస్తారని నాగభూషణమ్మ తెలియ జేశారు.

కార్డుకు మూడు కిలోల పామోలిన్

మార్చి నెలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీకి 285 మెట్రిక్ టన్నుల పామోలిన్ రెడీగా వున్నట్లు జాయింట్ కలెక్టర్ ప్రసాద్ తెలియ జేస్తున్నారు. పండుగలను దృష్టిలో వుంచుకొని టౌన్ ఏరియాలో పింకు, తెలుపు కార్డుల వారికి 3 కిలోలు, గ్రామీణ ప్రాంతాల్లో కార్డు ఒక్కింటికి 2 కిలోలు ఇస్తామని చెప్పినా, రేషన్ షాపులలో మాత్రం ఒక్క కిలో ఇచ్చి సరి పెడ్తున్నారు. వినియోగ దారులు డీలర్లను ఈ విషయమై అడిగి పామోలిన్ తీసుకోమని జె.సి. కోరుతున్నారు.

పార్లమెంటు ఎన్నికలకు మహిళా కాంగ్రెసు కమిటీ

టౌన్‌లో పార్లమెంటు ఎన్నికల ప్రచారం బరువు బాధ్యతలు మోసే మహిళా విభాగం కమిటీని నియోజక వర్గ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్ పందిళ్లపల్లి అరుణమ్మ నియమించారు. వీరిలో కౌన్సిలర్లు సిహెచ్ సరోజనమ్మ, ఎ. వనజాక్షి, ఆర్. సుబ్బలక్ష్మి, షేక్ ఆసియా బేగం, ఎస్. భానుశ్రీ, ఎం. అరుణ కుమారి వున్నారు. వీరుగాక వి. సుబ్బలక్ష్మి, ఎస్. జానకి దేవి, డి. లక్ష్మి, పి. సరోజనమ్మ, బి. వాణి, ఎం. జయలక్ష్మి, ఎస్. ఝాన్సీరాణి, వి. విజయ, బి. వాగమణి, వై. వనమ్మ, టి. విజయ కుమారి, వి. శ్రీలత, ఎస్. భూదేవమ్మ, పి. రామమ్మలను నియమించినట్లు అరుణమ్మ చెప్పారు.

డ్రైవర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం!

వింజమూరు ఐరిగేషన్ వర్కిల్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న టి. పోలయ్య అకస్మాత్తుగా చనిపోవడంతో ఆ కుటుంబాన్ని ఆదు కొనేందుకు 3 వేల రూపాయలను జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎ. అంకిశ్వర రావు స్వయంగా వెళ్లి అందించి వచ్చారట.

పొట్టి శ్రీరాములు 95 వ జయంతి

అమరజీవి పొట్టి శ్రీరాములు 95వ జయంతిని నెల్లూరు జిల్లా ఆర్య వైశ్య సంఘం జరిపింది. స్టోన్‌హౌస్ పేటలోని పాండురంగ అన్నదాన సమాజం నుండి ఊరేగింపుగా బయలుదేరి ఆత్మకూరు బస్టాండు వద్ద గల పొట్టి శ్రీరాములు బొమ్మ వద్దకు చేరి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనుమర్లపూడి తిరుమల రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నీలాకట్టి చిన్నయ్య, కోశాధికారి గుండ్లపల్లి మోహన రావు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు సదుగర పేపర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉద్యోగి బి. హరిప్రసాద్ రెడ్డి, హైమావతి; వీరి వివాహం 8 తేది కోవూరులో జరిగింది.

తిరుమల రావు అభినందన సభ

నెల్లూరు జిల్లా టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కనుమర్లపూడి తిరుమల రావు నియామకాన్ని పురస్కరించుకొని అభినంద సభ జరిగింది. వైశ్య ప్రముఖులు లక్ష్మీ నారాయణ, సోమిశెట్టి కాశయ్య, గుండ్లపల్లి మోహన రావు, వాకాటి తిరుపాలు, కొండపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు. తిరుమల రావు మరెంతో ఉన్నతిని పొందాలని ఆర్య వైశ్య సంఘం కార్యదర్శి నీలాకట్టి చిన్నయ్య ఆకాంక్షించి చివరన వందన సమర్పణ చేశారు. చెల్లించారు.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	13.4అ
సర్వేపల్లి రిజర్వాయరు	5.5 అ

పంచాంగం

చంద్రగ్రహణం

4 తేది గురువారం ఉదయం 5.30 గంటల నుండి 6.45 వరకు చంద్ర గ్రహణం

మార్చి నెల తిథులు

చైత్రశుద్ధ

తే 30 శని ఏకాదశి రా.గ. 2.10 వ

తే 31 ఆది ద్వాదశి రా.గ. 3.47 వ

ఏప్రెల్ నెల తిథులు

తే 1 సోమ త్రయోదశి రా.గ. 4.05 వ

తే 2 మంగళ చతుర్దశి రా.గ. 5.50 వ

తే 3 బుధ పూర్ణిమ పూర్తిగ

చైత్ర బహుళ

తే 4 గురు పాడ్యమి పూర్తిగ

తే 5 శుక్ర విదియ రా.గ. 4.50 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	
9672 క్రొత్తవి	3,800/-
9672 పాతవి	5,000/-
9674 క్రొత్తవి	3,800/-
9674 పాతవి	5,800/-
సున్నాలు	3,600/-
మూడు పిడికిళ్లు	3,200/-



ఉత్తరక్రియలు

మా తండ్రి

అల్లూరు ఘన్ శ్యాంసింగ్

26.3.96 తేది నెల్లూరులో స్వర్గస్తులైనారు. 4.4.96 మరియు 5.4.96 (గురు, శుక్ర వారాలు) 10, 11 రోజులు (కర్మక్రతువులు) అల్లూరు పేటలోని మా స్వగృహంలో జరుగుతాయి. బంధుమిత్రులకు తెలియజేయ గోరుతాం.

అల్లూరు నాగేంద్రసింగ్ - కుమారుడు

తమ్ముళ్లు: విరాట్‌సింగ్, బాలాజి సింగ్

బావమరుదులు: చైన్‌సింగ్, హనుమాన్‌సింగ్, కృష్ణసింగ్

అల్లుడు: మోహన్‌సింగ్

బావ: బాలాజీసింగ్

హిందీలోకి అమ్మోరు!

తెలుగు, తమిళ సినిమా రంగాలను ఒక్క ఊపు ఊపిన అమ్మోరు చిత్రం హిందీలో 'మాగీ శక్తి'గా డబ్ చేయబడుతోంది.

మీనా సంశయం

ఇతర తారల 'పెద్ద పక్కన అక్క' అని చెప్పి మాట్లాడే అలవాటు చాలా కాలంగా వుంది మీనాకు. ఇప్పుడా విషయం ఎందుకు చెప్ప వలసి వచ్చిందంటే, ఆమె ఇటీవల కనిపించి నప్పుడు తన మనసులోని మాటను వెలిబుచ్చింది. 'నాది గ్లామర్‌గా కనిపించే స్ట్రక్చర్ కాదు గనుక చాలీ చాలని దుస్తులతో నటించడానికి ఇష్టపడనని చెప్పాను. అది చదివితే, అలా కనిపించే తారల పట్ల నేను వ్యంగ్యంగా కొట్టి ఉండొచ్చని రోజాక్క వంటి నా వెల్ విషర్స్ నన్ను అపార్థం చేసుకోరు కదా సార్?'' అంది; ఆమె కాదు, బేబీ శాలిని అక్క కూడా ఏమీ అనుకోరు అని జవాబిచ్చే సరికి మీనా [illegible] విచిత్రంగా చూసింది.

ఎవడైతే నాకేంటి?

జయప్రద నటించిన చిత్రానికి ఈ పేరు పెట్టడానికి కారణ మేమిటో నిర్మాతకే తెలియాలి. ఆమె ఈ చిత్రంలో సినిమా నటిగాను, రాజకీయ నాయకు రాలుగానూ నటించిందట. రాజకీయాలను అడ్డు పెట్టుకొని విచ్చలవిడిగా హత్యలు చేస్తూ అమాయక ప్రజలను కులం, మతం పేరుతో మోసం చేస్తున్న దుర్మార్గుల ఆట కట్టించిన యువకుడుగా విజయ్ కాంత్ నటించారు. శుభ, మనోరమ, నంబియార్, మన్సూర్ అలీఖాన్, విజయకుమార్, సెంథిల్ నటించారు. మాటలు: వసంత కుమార్. పాటలు: వెన్నెలకంటి. సంగీతం: ఇళయరాజా, దర్శకత్వం: లియాకత్ అలీఖాన్.



బోడు గులాబీలు చిత్రంలో డిస్కో శాంతి

"నేను కోతి లాంటి మనిషిని!"

తిరుపతిలో ఇటీవల 'ఉగ్ర శంఖారావం' మహాసభలో జరిగిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని దిన పత్రిక లేవీ పేర్కొన లేదెందువల్లో? లక్ష్మీపార్వతి వేదిక పై తన పక్కన ఆసీనులై ఉన్న నటుడు బాబూ మోహన్ గురించి చెప్తూ, "శ్రీవారు అత్యున్నతమైన స్థానంలో ఉన్నప్పుడు ఆయన అడుగులకు మడుగు లొత్తుతూండే వాడు మోహన్ బాబు. పరిస్థితి అనుకోని మలుపు తిరిగే సరికి మోహన్ బాబు అటు జారుకోగా, ఆయన పేరులోనే కుడి ఎడమలైన ఈ బాబూ మోహన్ ఇటు చేరారు'' అన్నారామె. "అన్నలారా! అంత పెద్ద మనిషిని కాను నేను. మనిషిని కూడా కాదు కాని, కోతి లాంటి మనిషిని. అంటే, నవ్వించే నటుడ్ని మాత్రమే కాదు; హనుమంతుడిలా నమ్మిన బంటునని మనవి చేసు కొంటున్నాను'' అని బాబూ మోహన్ చేతులెత్తి అందరికీ నమస్కరించాడు. వెంటనే "చూసి రమ్మంటే కాల్చి రాడు కదా?'' అని ఎవరో వ్యాఖ్యానించే సరికి సభలో ఓ వంక గొల్లున నవ్వులు.

నల్లపూసలు

వివాహ సమయంలో వధువు మెడలో నల్ల పూసలు ఎందుకు వేస్తారు? సుమంగళి అయిదవ తనానికి దిష్టి తగల కుండా రక్షా కవచాలుగా కాపాడతాయని వేస్తారు. వేధింపులకు గురి అయ్యే ఆడవారు తమ నిరసనని ఎలా తెలుపుతారో చెప్పడానికి నల్లపూసలు టైటిల్‌ను ఎన్నుకున్నాం అన్నారు డైరక్టర్ బాబ్జీ. కథ కూడా ఆయనే సమకూర్చారు. అలీ హీరో. అతని తమ్ముడు ఖయ్యూం కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. రవీనా, ఇంద్రజ, ఎ.వి.ఎస్., తనికెళ్ళ భరణి, సూత్రధార ప్రసాద్, డబ్బింగ్ జానకి, మల్లికార్జున రావు, కళ్ళు చిదంబరం, ఐరన్ లెగ్ శాస్త్రి, రమాప్రభ పాత్రధారులు. మాటలు: ఎల్.బి. శ్రీరాం, సంగీతం: వందేమాతరం శ్రీనివాస్.

తమిళం నుంచి పోలేరమ్మ

అమ్మోరు చిత్రాన్ని ఆంధ్ర ప్రేక్షకులు అంతగా ఆదరించారు గనుక 'అమ్మన్‌కోట్టై' అనే తమిళ చిత్రాన్ని 'పోలేరమ్మ'గా డబ్ చేసి విడుదల చేస్తే ఇంకా ఎంతగా ఆదరిస్తారోనని నిర్మాత ఎం. సాంబశివ రావు ఆశ. ఒక పోలేరమ్మ భక్తురాలికి - మంత్ర గత్తెకు నడుమ జరిగే పోరాటమంట ఈ చిత్రం. మాయలు, మంత్రాలకు కొదవ ఉండదు. గ్రాఫిక్ వర్క్ అపూర్వంగా ఉంటుందట. మోహిని, సీత, శేఖర్ ముఖ్య పాత్రధారులు. మాటలు: ఎం. రాజశేఖర్. పాటలు: పొందూరి. సంగీతం: శిల్పి. దర్శకత్వం: రాంచంద్.

మేయర్ చక్రవర్తి

కృషి, పట్టుదల ఉంటే ఎవరైనా ఉన్నత స్థితికి చేరుకోవటం తథ్యం. అయితే ఈ ఎదుగుదలలో మానవత్వపు విలువలు ఉపేక్షించరాదు అనే సందేశాన్నిచ్చే మేయర్ చక్రవర్తి డబ్బింగ్ చిత్రంలో తల్లి కూతుళ్లుగా మీనా ద్విపాత్రాభి నయం విశేషాకర్షణ అన్నారు నిర్మాత మిడతల నారాయణ రావు. శరత్ కుమార్ హీరో. మాటలు, పాటలు: వెన్నెలకంటి. సంగీతం: దేవా. దర్శకత్వం: మణివాసన్.

అమల బిడ్డను అక్కున చేర్చుకున్న అక్కినేని

ఇటీవల 'స్క్రీన్ వీడియోకాన్' అవార్డుల కార్యక్రమం మద్రాసులో జరిగింది. క్రిక్కిరిసిన జనంతో ఆడిటోరియం నిండి పోగా వేదిక ముందు మొదటి మూడు వరుసల సీట్లు సినిమా తారల కోసం ప్రత్యేకించ బడ్డాయి. చాలా కాలం తర్వాత మద్రాసుకు వచ్చిన అమల అందర్నీ పలుకరిస్తూ కనిపించింది. ఐతే, అందర్నీ ఆకర్షించింది ఆమె ఎత్తుకున్న అఖిల్. సిసింద్రీ చిత్రంలో ఉత్తమ బాల నటుడుగా అఖిల్ ఎన్నికయ్యారు. తమిళ డబ్బింగ్ 'కుట్టి కుళందై' (చిట్టి పాపాయి) త్వరలో విడుదల కానుంది. ప్రతివారూ అఖిల్ గురించే అడగడంతో అమల ఎంతగానో మురిసి పోయింది. అబ్బాయిక ఇప్పుడు రెండున్నర సంవత్సరాలట. తల్లి పాలు తాగకుండానే పెరిగాడని అమల అంటే, ఎందుకని అడిగింది రేవతి. 'ఎందుకో వీడికి సహించలేదు. నాకన్నా నాన్నంటేనే వీడికి ఎక్కువ ఇష్టం' అంది. సినిమా హీరో అవుతాడేమో అంది మనోరమ. ఆ ఛాయలు కనిపిస్తున్నాయి; ఇప్పుడిప్పుడే చేతులు, కాళ్ళు తిప్పుతూ ఏవేవో డాన్సులు చేస్తాడు. వచ్చీ రాని పాటలు పాడుతాడు అంది అమల. ఇంతలో కోవై సరళ 'ఐతే, తండ్రిని మించి పోతాడన్న మాట!' అంటూ కాస్త తగ్గు స్వరంలో అప్పుడప్పుడు మీ మావయ్య నాగేశ్వర రావు గారిని కలుసు కుంటుంటారా? అంది. అందుకు అమల ఆ మాట ఎందుకు అడిగారు అంది విస్మయంతో; అబ్బే! మీ వివాహానికి ఆయన ఒప్పుకోలేదని అప్పుడెవరో చెపితేనూ అంది కోవై సరళ. అమల నవ్వుతూ

కొరవ 11 పేజీలో

గందరగోళపు హాస్యం, అపహాస్యపు శృంగారం

అక్కుం బక్కుం

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

"అక్కుం బక్కుం'' అనే పేరు చిత్ర విచిత్రంగా వుంది. దీని అర్థమేమిటో అగమ్య గోచరంగా వుంది. నిరర్థకమైన ఈ పేరుతో హాస్య ధోరణిలో చిత్రం తయారు చెయ్యాలను కున్నాడు దర్శకుడు కోడి రామగోపాల్. చిత్రం పేరులో అర్థం ఎలా మృగ్యమో, చిత్రంలో హాస్యం కూడా అలాగే మృగ్యం.

ఈ హాస్య చిత్రం కోసం సినిమా రంగంలో పేరు మోసిన హాస్య నటీ నటులందర్నీ ఎన్నుకొన్నాడు దర్శకుడు. అలీ, బ్రహ్మానందం, భరణి, బాబూ మోహన్, మల్లికార్జున రావు, గుండు హనుమంత రావు ఈ హాస్య దిట్టలంతా చిత్రంలో వున్నారు. మంచి హాస్య నటులను ఎన్నుకుంటేనే సరిపోయిందా, వారిని సక్రమంగా ఉపయోగించుకొని వారి చేత హాస్య సృష్టి జరిపించాలి కదా? హాస్య సృష్టికి అనువైన సన్నివేశాలు, సంభాషణలు అవసరం కదా? కాని సన్నివేశాలన్నీ నీరసంగా వున్నాయి. జనార్దన మహర్షి మాటల్లో హాస్య ధోరణి కనిపించలేదు. అక్కడక్కడా హాస్యం కోసం ద్వంద్వార్థపు మాటలను ఆశ్రయించాడు రచయిత. వచ్చే చిన్నల్లుడు బిడ్డలు పుట్టించ గలడా లేదా అని అతన్ని డాక్టర్లు పరీక్షిస్తూ 'ఒకసారి తీస్తారా?' అంటాడు. పెద్దల్లుడు (బ్రహ్మానందం) తన భార్యకు బిడ్డలు పుట్టించే ప్రయత్నంలో కామ శాస్త్రం పుస్తకంతో నిద్రపోతున్నా భార్యను లేపి ఇదిగో దీన్ని చూడు అంటాడు. అబ్బా ఇన్నాళ్లు చూస్తూనే వున్నాగా అంటుంది భార్య. ఇలా ద్వంద్వార్థపు భాషను హాస్యం కోసం ఉపయోగించు కున్నారు.

ఈ చిత్రంలో హీరో కృష్ణ, ప్రియాంకతో ఒక నృత్య సన్నివేశంలో కనిపిస్తాడు. 'కొలన్న కొలనే కృష్ణమను కోలనే' అని ప్రియాంక పాడగా 'రాధొచ్చే హాయిలే' అని కృష్ణ పాడుతూ నృత్యం చేస్తాడు. చిత్రానికంతా ఈ దృశ్యం చూడ తగింది. కృష్ణ ఈ నృత్యంలో పాల్గొనటంతో ఈ చిత్రానికి విలువొచ్చింది. ఇతర నటీనటుల కెవరికీ ప్రాముఖ్యత లేదు.

దర్శకుడే ఈ చిత్రానికి కథ వ్రాశాడు. కథ గజిబిజిగా వుంది. కొంత దూరం ఒక దారిలో నడిచి ఆ తర్వాత మరో దారి పట్టుంది. కథ మీద కూడా దర్శకుడు శ్రద్ధ చూపలేదు.

ఒకప్పుడు జమీందారుగా వెలుగొందిన హరిశ్చంద్ర ప్రసాద్ (కోట శ్రీనివాస రావు) తన ఆస్తి పాస్తులు కరిగి పోతున్నా ఆ జమీందారీ తత్వం, దర్పం మానడు. తన ముద్దుల కొడుకు బాలు (అలీ)కు కోటీశ్వరుని కూతురుతో పెళ్ళి జరిపించాలనుకుంటాడు. బాలుని జమీందారు కొడుకులాగే పెంచుతాడు. అందు కోసం అందరి వద్దా అప్పులు చేస్తాడు. బాలు, మేజర్ చంద్రకాంత్ (తనికెళ్ళ భరణి) అనే కోటీశ్వరుడి

కొరవ 11 పేజీలో


PHILIPS

ఫిలిప్స్

కలర్, B/W టి.వి.లు
రేడియోలు, స్టీరియోలు,
షేవర్లు, వ్యాక్యూమ్ క్లీనర్లు,
మిక్సీలు, ఐరన్లు, కుక్కర్లు
ఆథరైజ్డ్ డీలర్లు
ఫోన్:23446

S.S. పాయింట్

Let's make things better.



ఆయిల్ పాం పండిస్తే రైతుకు అంతా లాభమే!

మన దేశంలో నూనె కొరత తీవ్రంగా వుందని ఆయిల్ పాం పంటను పండిస్తే లాభాలు అద్భుతం, ముఖ్యంగా వ్యవసాయాని నష్టమన్నదే వుండదని ఆయిల్ పాం ప్రాజెక్టు డైరక్టర్ ఎం. నారాయణ రావు భరోసా యిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తలసరిన ఒక మనిషికి 17 కేజీల నూనె అవసరం కాగా కేవలం 3 కేజీలు మాత్రమే దొరుకు తున్నట్లు చెప్పారాయన. అందువల్ల హెక్టారుకు 4 టన్నుల ఆయిల్ నిచ్చే ఆయిల్ పాం పట్ల నెల్లూరు రైతులు శ్రద్ధ చూపాలని 27 తేది సింహపురి ఆగ్రో ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో విలేకరులతో ముచ్చటిస్తూ తెలిపారు. ఆయిల్ పాం పంటకు అనువైన పరిస్థితులు రాష్ట్రంలో వున్నాయని, ప్రభుత్వ సబ్సిడీ, గ్యారంటీ రేటు వల్ల రైతులకు నష్టమే రాదని వివరించా రాయన. జిల్లాలో 24 మండలాలు ఆయిల్ పాం సాగుకు అనువైనవిగా గుర్తించారట. సింహపురి ఆగ్రో ప్రాడక్ట్స్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ జక్కా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మనుబోలు వద్ద తమ కంపెనీ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ మే చివరి వారం లేదా జూన్ మొదటి వారం నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుందని చెప్పారు. ఫ్యాక్టరీ పరిధిలో నెల్లూరు రూరల్, బుచ్చి, వెంకటాచలం మండలాలు వున్నాయని, వీటికి అదనంగా మరో మూడు మండలాలు కేటాయించమని కోరుతున్నామని తెలియ జేశారు. ప్రస్తుతం తమ నర్సరీలో లక్షా 50 వేల మొక్కలు రెడీగా వున్నాయని, నెల్లూరు రైతులు ఉత్సాహ వంతులు కాబట్టి తమ ఫ్యాక్టరీ అభివృద్ధి చెందగల దన్నారు. నెల్లూరు పొదలకూరు రోడ్డులోని జౌ కాలనీలో తమ కార్యాలయంలో సంప్రదిస్తే పూర్తి సమాచారం అందిస్తామన్నా రాయన. సమావేశంలో హార్టీకల్చర్ జె.డి. గోపాలకృష్ణా రెడ్డి కూడా పాల్గొన్నారు.

జెఎస్‌రెడ్డి నోరూరిస్తున్నాడు!

అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి

బుచ్చిరెడ్డి పాళెం వద్ద కనిగిరి చెరువులో అనుమానాస్పద స్థితిలో సిద్ధారెడ్డి శేఖర రెడ్డి అనే యువకుడి మృత దేహం 24 తేది బయట పడింది.

మొదట ఈ శవాన్ని గుర్తించడం కష్టమైంది; అయితే అతడి జేబులో ఉన్న లోని రశీదుల వల్ల అతను గొల్ల కందుకూరుకు చెందిన శేఖర రెడ్డిగా పోలీసులు గుర్తించారు. శవం జేబులో బుచ్చి రెడ్డిపాళెం కో ఆపరేటివ్ బ్యాంకుకు చెందిన లోను కార్డు ఉండింది. ఆ కార్డులో రేబాల గ్రామంకు చెందిన ములుమూడి రమణా రెడ్డి అనే వ్యక్తి ఈ నెల 15 వ తేదిన బంగారు నగలు తాకట్టు పెట్టి 25 వేల రూపాయలు అప్పు తీసుకున్నట్లు వివరాలు వుండినాయి. అయితే మృతుడు తన నడుంకు రాయి కట్టుకుని చెరువులో దూకినట్లు తెలుస్తొంది. బుచ్చి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన శేఖర రెడ్డికి బ్యాంకు లోను కార్డుకు ఏ విధమైన సంబంధం ఉందో తెలియ రావడం లేదు. ఆ లోను విషయంలో ఏదో గోల్మాల్ జరిగి, అతని మృతికి దారి తీసి ఉంద వచ్చునే అనుమానాలు కలుగు తున్నాయి.

ఉచిత ఉపనయనాలు

బుచ్చిరెడ్డి పాళెం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఉపనయన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు శ్రీ గుడ్లూరు సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఏప్రెల్ 22 వ తేది శంకర జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం శంకర స్వాముల వారి మఠంలో ఈ కార్యక్రమం జరుపుతారట. ఉపనయ నాలు చేయించు కోగోరిన వారు గుడ్లూరు సుబ్రహ్మణ్యం, కేర్ ఆఫ్ ఎట్టు, బుచ్చిరెడ్డి పాళెం అన్న చిరునామాకు ఉత్తరం వ్రాయాలని కోరుతున్నారు.

బుచ్చి కరెంట్ చోరికి ఉద్యోగులే రక్షకులు

అసలే నష్టాలలో మునిగి వున్న విద్యుత్ బోర్డును మరింత త్వరగా దివాలా తీయించడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లున్నారు - బుచ్చి కరెంట్ ఉద్యోగులు. వారి ప్రవర్తన మరీ అన్యాయంగా వుంది. వీరే దగ్గరుండి కరెంట్ చోరిని ప్రోత్సహిస్తున్నారు. గ్రామాలలో పెళ్లిళ్ల వంటి శుభకార్యం వుందని తెలిస్తే చాలు - హెల్పరో, లైన్‌మెనో వారింటికి వెళ్లి, వీధిలోని తీగల నుంచి దొంగ కనెక్షన్ ఇచ్చి విద్యుద్దీ పాలంకరణ చేసేసి వస్తున్నారు. లంచం ఇస్తే చాలు - ఎంత కరెంట్ వాడినా వీరికి అభ్యంతరం లేదు. ఇంటి కనెక్షన్లకు,

ఎక్కువగా విద్యుత్ ఉపయోగించే ప్రైవేట్‌సంస్థలకు వుద్యోగులే వెళ్లి మీటర్ రీడింగు తగ్గించే ప్రత్యేక ఏర్పాటు చేసి లంచాలు మెక్కు తున్నారు. కొత్త కనెక్షన్లలకు డిడిలు కట్టిన వారు వాటితో పాటు ముడుపులు చెల్లిస్తేనే కనెక్షన్లు ఇస్తున్నారు; పలు గ్రామాల్లో విద్యుత్ లైన్లకు రోట్లు వేసి వారాన్నికి పాల్పడుతున్నా పట్టించుకొనే నాథుడే లేడు. వున్నతాధికారులు ఒకసారి

వీరిట్లా వుంటే విద్యుత్ బోర్డు దివాలా తీయదా మరి!

బుచ్చిరెడ్డి పాళెం ఎఇ ఆఫీసుకు వెళ్లడంతో పాటు టౌన్‌లో ఆకస్మిక దాడులు నిర్వహిస్తే స్థానికంగా పనిచేసే అధికారుల గుట్టు రట్టవుతుంది.

కావలిలో దొంగ నోట్లు

కావలిలో ఇటీవల దొంగ నోట్ల చలామణి ఎక్కువైంది. జనవరి నెలలో సంక్రాంతి పండుగ సమయంలో ఒక ముఠా ఈ నోట్లను మార్చినట్లుంది. కావలి వ్యాపారస్తులు అప్పుడే మోసాన్ని పసిగట్ట లేకపోయారు. బ్యాంకు అధికారులు మాత్రం దొంగ నోట్లను గుర్తించి వాటిని జమ చేయను పచ్చిన వ్యాపారస్తులను సవాలక్ష ప్రశ్నలతో వేధించుక తింటున్నారు. పోలీసులూ రంగ ప్రవేశం చేశారు. ఈ దొంగ నోట్లు ఎక్కడి నుండి చలామణి అయ్యాయి అనే విషయాన్ని ఎవరూ తెలుసు కోలేక పోతున్నారు. పోలీసుల వేధింపులు పడలేక ఇప్పుడు ఎవరికి దొంగ నోటు కన్పడినా, వెంటనే గుట్టు చప్పుడు కాకుండా కాల్చి పారేస్తున్నారు. పోలీసులు ఈ విషయం తమకు పట్టనట్లే వ్యవహరిస్తున్నారని వ్యాపారస్తులు విమర్శిస్తున్నారు.

కావలిలో టివి తరహా ప్రజావేదిక!

ప్రైవేట్ టివి ఛానళ్లలో ప్రసారమయ్యే ప్రజావేదిక కార్యక్రమాన్ని అనుకరించి కావలిలోని భారతి మహిళా మండలి ఇటీవల ఒక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఆర్డీవో రఘునందన రావుతో పాటు పలువురు అధికారులు, రాజకీయ నాయకులు ఇందులో పాల్గొన్నారు. కావలి, జలదంకి, బోగోలు మండలాల్లో నీరు లేక ఎండి పోతున్న పైర్ల కోసం సోమశిల నుండి సంగం ఆనకట్టకు వస్తున్న నీటిని కావలి కాలువకు మరలిస్తా మన్నారు. దీనివల్ల చినక్రాక చెరువుకు 70 క్యూసెక్కుల నీరు వచ్చి నీటి మట్టం పెరుగు తుందని, కావలి ప్రాంత చెరువులకు ఈ చర్య వల్ల నీరు వస్తాయని ఆర్డీవో వివరించారు. కావలి టౌన్‌లో ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరా, కొత్త కనెక్షన్లు ఇవ్వడంలో ఎన్నో అవక తవకలు జరుగు తున్నాయని వాటికి పరిష్కారం చెప్పమని ఒక వినియోగ దారుడు కోరగా ఎల్.పి.జి. డీలర్లు, వినియోగ దారులతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు. టౌన్‌లో ఆధ్వాన్న స్థితిలో వున్న [illegible] [illegible] పట్టణంలో [illegible] గురించి [illegible] [illegible] వలంటర్ల దేవసేనను కొందరు మహిళలు నిలదీశారు. రోడ్ల మరమ్మతు చేసేందుకు 50 వేల రూపాయల టెండరు పిలవడం జరిగిందని, త్వరలో ఈ పనిని చేపడతా మన్నారామె. టౌన్‌లో సిటీ సర్వీసులు నడపాలని కంచి, పుట్టపర్తి బస్సులను పున రుద్ధరించమని కోరగా చాలినంత మంది ప్రయాణీకులు లేనందువల్ల ఆ సర్వీసులను రద్దు చేసినట్లు ఆర్టీసి డిపో మేనేజర్ ప్రధాన్ చెప్పారు. కచ్చేరి మిట్ట, బలిజ వీధితో పాటు టౌన్‌లోని అన్ని చోట్ల దొంగతనాలు అరికట్టను పోలీసు గస్తీ ముమ్మరం చేస్తామని డిఎస్పీ జి. అమర్‌నాథ్ హామీ ఇచ్చారు. మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి సీతా భాగ్యలక్ష్మి కార్యక్రమానికి మోడరేటర్‌గా వ్యవహరించారు. ప్రజా వేదికలకు సామాన్యంగా అధికారులు రాకుండా తప్పించు కొంటుంటారు. ప్రజల వద్దకు పాలన కార్యక్రమం తరువాత కావలి అధికారులకు ధైర్యం వచ్చినట్లుంది.

పోలీసుకు భయపడి గుట్టు చప్పుడు కాకుండా కాల్చి పారేస్తున్నారు!

సాయిబాబా పేరుతో కుచ్చుల టోపీ

రేపల్లెకు చెందిన కృష్ణారెడ్డి అనే ఘరానా మోసగాడు సోమశిల గ్రామస్థుల నెత్తిన కుచ్చుల టోపీ పెట్టబోయి, కోర్టులో తప్పించుకొని పారిపోయాడు. నెల క్రితం ఇతను సోమశిలకు వచ్చి తాను సాయిబాబా భక్తుడినని, తనకు లక్షల ఆస్తి వుందని, కాని రోడ్డు ప్రమాదంలో తన కుటుంబ సభ్యులు మరణించడంతో దైవ చింతనలో కాలం గడుపు తున్నానని చెప్పుకున్నాడట. సాయిబాబా తన కలలో కనపడి, సోమశిలలోని భక్తులు గుడిలేక అనేక కష్టాలు పడుతున్నారని, అక్కడకు వెళ్లి గుడి కట్టించమని తనను ఆజ్ఞాపించినట్లు గ్రామస్థులను నమ్మించాడు. బాబా [illegible] పేరుతో హంగామా సృష్టించాడు. [illegible] [illegible] భక్తులతో కలసి [illegible] [illegible] బ్యాంకులో [illegible] [illegible] సాయిబాబా [illegible] [illegible] బ్యాంక్ ఆఫ్ ఇండియాలో [illegible] ప్రారంభించారు. 10 రోజుల తరువాత బ్యాంకుకు వచ్చి 20 లక్షల రూపాయలకు చెక్కులు వ్రాసి రేపల్లె బ్యాంకులో తన ఖాతాలో డబ్బు వుందని, ఈ చెక్కులు చెల్లించమని అడిగాడట. బ్యాంకు మేనేజర్‌కు కృష్ణారెడ్డి ప్రవర్తన పై అనుమానం వచ్చినా, భక్తులకు ఎక్కడ కోపం వస్తుందోనని రహస్యంగా సమాచారం సేకరించమని ఒక మెసెంజర్‌ను రేపల్లె బ్యాంకుకు పంపాడు. ఈ విషయం బ్యాంకులోని బాబా భక్తులు కృష్ణారెడ్డి చెవిలో [illegible] [illegible] [illegible] మోసగాడు [illegible] 100 [illegible] మోసపోయిన భక్తులు కాని, బ్యాంకు అధికారులు గాని పోలీస్‌కు ఫిర్యాదు చేయలేదు.

సోమశిలలో తృటిలో తప్పిన ఘరానా మోసం

షార్‌వాణి కథల పోటీ ఫలితాలు

శ్రీహరికోటలోని సాహితీ సమాఖ్య షార్‌వాణి ఉగాది కథల పోటీలను నిర్వహించింది. పోటీల్లో గూడూరు చిరమన శ్రీనివాసులు రచించిన హృదయం లేనోడు కథ ప్రథమ బహుమతి గెలుచుకొన్నది. నెల్లూరుకు చెందిన ఏ. కామయ్య వ్రాసిన విలువల్లా [illegible] ద్వితీయ బహుమతి, అక్కడూరు రచించిన కె.వి. కృష్ణారావు [illegible] 'బ్యాంక్ పోస్టర్' కు తృతీయ బహుమతి లభించింది. పోటీకి న్యాయ నిర్ణేతలుగా 'వనిత' కోటేశ్వర రావు, వెంకటేశ్వర రావు (బాపట్ల), మరికొందరు [illegible] వ్యవహరించినట్లు షార్‌వాణి కన్వీనర్ [illegible] తెలిపారు.

రోగులను దోచుకొంటున్న బుచ్చి వైద్యులు

[illegible] తినడంలో బుచ్చి డాక్టర్లు స్పెషలిస్టు[illegible]

జిల్లావార్తలు

10 పేజీ కొరవ

ఇంజక్షన్ తప్పనిసరి అనేది బుచ్చిరెడ్డి పాళెం వైద్యుల సిద్ధాంతం. ఆ ఇంజక్షన్ తోనే రోగిని దోచుకోవడం మొదలవుతుంది. ఆరోగ్య సాధికన్నా రోగి ఆర్థిక స్థితిని పరిశీలించడంలో ఇక్కడి వైద్యులు సిద్ధహస్తులు. రోగి ఆర్థిక స్థోమతను బట్టి పనికిరాని పరీక్షలు చేయించుకుని రమ్మంటూ ల్యాబ్‌లకు పంపుతారు. ఈ ల్యాబ్‌ల వారు కొంత పర్సంటేజి సొమ్మును డాక్టర్లకు సమర్పించడంతో వీలైనన్ని ఎక్కువ కేసులను ల్యాబ్‌లకు పంపుతారు. తాము వ్రాసిన ల్యాబ్‌లకే వెళ్ళాలని, లేకపోతే రోగ నిర్ధారణ సక్రమంగా చేయలేమని రోగిని బెదర గొడతారు. తమ ప్రాపకంలో ప్రతికే మందుల షాపు వారికి రోగిని ఎరగా వేస్తారు. బుచ్చిరెడ్డి పాళెంలో వున్న మందుల షాపుల్లో 99 శాతం ఎవరో ఒక డాక్టరు ఆధారంగా నడుస్తున్నాయి. వైద్యులను వేరే ప్రాంతాల నుండి తామే తీసుకు వచ్చి, వాళ్లకు ఆసుపత్రికి అవసరమైన భవన వసతి చూపి, ఆ భవనం అద్దె తామే కడుతూ, నెలకు కొంత కమీషన్ డాక్టరుకు అందిస్తూ ఆ వైద్యుడి అడుగులకు మడుగులు ఒత్తుతూ జీవించాల్సిన ఖర్మ పట్టింది మందు లంగళ్ళ వారికి. మందుల షాపు బాబులు రోగులను దోచు కోవడానికి సదరు వైద్యులు పరోక్షంగా సహకరిస్తారు. రోగికి అవసరమైన, అనవసరమైన మందులను ఒక పొడవాటి కాగితం పై గీకి తన మందుల షాపులోనే తెమ్మని కండిషన్ పెడతారు. మందుల కాలపరిమితి దాటే సమయంలో షాపు అతను ఆ మందుల జాబితాను డాక్టరు టేబిల్ పై పెడితే రోగికి అవసరం లేక పోయినప్పటికీ ఆ మందులను వ్రాసి తెమ్మంటారు. తమకు వచ్చే కాంపిట్స్‌ను షాపు ద్వారా విక్రయించి పర్సంటేజి పొందు తుంటారు.

వేలాది రూపాయల మందులు మింగినా రోగం కుదరక నెల్లూరు, మద్రాసు వంటి పట్టణాలలో వైద్యుల వద్దకు పరిగెత్తడం పరిపాటై పొయ్యింది. బుచ్చిరెడ్డి పాళెంలో సుమారు 30 మందుల షాపులు ఉండగా వారిలో ఇద్దరు ఆర్.ఎం.పి.లు. మినహాయించి మిగిలిన మందుల షాపులన్నీ దొంగ సర్టిఫికెట్లతో నడుస్తున్నాయి.

మందుల ప్రహసనం పూర్తి కాగానే తమ ఆసుపత్రిలో రోగులను ఎక్కువ రోజులు ఉంచు కునేందుకు వైద్యులు అవసరం లేక పోయినా శస్త్ర చికిత్సలు చేయడం అనివార్యతగా మారింది. బుచ్చి వైద్యులకు పట్టిన దురాశాచి ఎప్పుడు వదుల్తుందో తెలియదు కాని, ఈలోగా రోగులు పట్టి పున్నాపికి వరక ప్రయాణం కట్టిస్తున్నారు. ఈ దుర్మార్గాన్ని ఆపే వారెవరైనా లేరా?

జొన్నవాడ ఆలయం ఆదాయం

95-96 ఆర్థిక సంవత్సరంలో జొన్నవాడ కామాక్షి తాయి దేవస్థానానికి వేలం పాటల ద్వారా 1,89,800 రూపాయల ఆదాయం వచ్చింది. ప్రసాదాలు, తల నీలాలు, కొబ్బరి చిప్పలు అమ్మగా ఈ మొత్తం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కె. పాపయ్య తెలియ జేస్తున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 71 వేల రూపాయల ఆదాయం పెరిగిందట.

సినిమా

9 పేజీ కొరవ

అరంతా అప్పుడు. అఖిల్ పుట్టగానే అంతా సర్దుకు పోయింది. తరచు ఏదైనా మూడుపోతే తాతగారు ఉండలేరు. క్రికెట్‌బ్యాట్, రకరకాల ఆట సామానులు మా ఇంట్లో వుండేవన్నీ ఆయన తెచ్చినవే అప్పను కదా అఖిల్? అంటూ అఖిల్‌ను ముద్దెట్టుకుంది. ఈ వయసులోనే అవార్డు అందు కుంటూన్న అఖిల్‌ను, తల్లిని అభినందించారు అందరూ.

డబ్బింగ్ చిత్రాలే మేలు

ఈ రోజుల్లో స్ట్రెయిట్ చిత్రాల కన్నా డబ్బింగ్ చిత్రాల వల్లే నాలుగు డబ్బులు చేసుకోవచ్చనే నిర్ణయానికి వచ్చారు చాలా మంది నిర్మాతలు. మద్రాసులోని డబ్బింగ్ ఆర్టిస్టు లందరూ బిజీగా వున్నారు. మంచి కథ, కథనం ఉన్న చిత్రాలు కాకపోతే ఎందుకు డబ్ చేస్తారు? అంచేత, స్ట్రెయిట్ చిత్రాల కన్నా డబ్బింగ్ చిత్రాలే ఆసక్తి దాయకంగా వుంటోమ్మ అని అభిప్రాయ పడుతున్నారు ప్రేక్షకులు.

కె. విశ్వనాథ్ దర్శకత్వం

కె. విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రాశీ మూవీస్ నిర్మించే చిత్రంలో వెంకటేష్ సరసన రమ్యకృష్ణ, గవరి నాయికలు.

చిత్రసమీక్ష

9 పేజీ కొరవ

కుమార్తె స్వప్నను ప్రేమిస్తాడు. స్వప్నకు రెండు విచిత్ర కోరికలు వుంటాయి. కాలేజీలో పరీక్ష తప్పాలి, పెండ్లి చేసుకోవాలి, గర్భవతి కావాలి ఇవీ ఆమె కోరికలు.

స్వప్నకు, బాలుతో పెళ్ళవు తుంది. పదహారు రోజుల పండుగ నాడు హరిశ్చంద్ర ప్రసాద్ తన కోడలు స్వప్నకు కోటి రూపాయ లిస్తానంటాడు. కాని ఇవ్వలేక పోతాడు. దానితో మేజర్ చంద్రకాంత్ తన కూతురు స్వప్నను తీసుకొని పోతాడు గర్భాదానం వాయిదా వేస్తాడు. దానితో స్వప్న నిరాశ పడుతుంది.

మేజర్ చంద్రకాంత్ పెద్ద కూతురు గాంధారిని (శ్రీలక్ష్మి) కామరాజు (బ్రహ్మానందం) పెళ్ళి చేసుకొంటాడు. అతనికి పిల్లలు పుట్టరు. మేజర్ చంద్రకాంత్ పిల్లల కోసం కామరాజును వేధిస్తుంటాడు. పెత్తనమంతా చెలాయిం చాలని కామరాజు అప్పలకొండ అనే అతని సహాయంతో తన మామను కిడ్నాప్ చేయిస్తాడు. చివరన ఈ రహస్యం తెలుస్తుంది. బాలు [illegible] అప్పలకొండకి బుద్ధి చెప్పబోతాడు. అక్కడ పెద్ద ఫైటింగు. బాలుదే విజయం. హరిశ్చంద్ర ప్రసాద్ బాలుని స్వప్నను కలుపుతాడు. ఇదీ కథ.

అంతా గందర గోళంగా అల్లుకున్న కథ. దృశ్యాలు; హా[illegible] [illegible] వెళ్ళా, షిప్పే వారు జాబ్బి [illegible] [illegible] కొంత [illegible] దర్శకుడు శ్రద్ధ తీసుకొని వుంటే చిత్రం మొత్తం హాస్య రసభరితంగా సాగేది.

జనవాణి

3 పేజీ కొరవ

ప్రయాణీకులు నిలబడేందుకు బస్ షెల్టర్ లేదు. దీనివల్ల బస్సుల కోసం ఎదురు చూసే వాళ్లు బస్టాండులోని దుకాణాల పంచలలో నిలబడాల్సి వస్తున్నది. ఎండా కాలం, వానా కాలాల్లో ప్రయాణీకుల బాధలు వర్ణింపలేం. లక్షలాది రూపాయల నిధులు వివిధ పథకాల క్రింద విడుద లవుతున్నా పంచాయితీకి బస్ షెల్టర్ కట్టాలనే స్పృహ రాకపోవడం ఆశ్చర్యకరం.

అనంతసాగరం -షేక్. అల్తాఫ్

శ్రీలంక క్రికెట్ జట్టుకు అభినందనలు!

విజయం అంటే ఇలా [illegible] [illegible]ట్లు అద్భుతాలు చేసి క్రికెట్ [illegible] కప్పును స్వంతం చేసుకొన్న శ్రీలంక జట్టుకు అభినందనలు. సిసలైన ప్రొఫెషనల్ ఆటతో మొదటి లీగ్ మ్యాచ్ మొదలు నుంచి చివరి పోటీ వరకు వంక పెట్టలేని రీతిన లంక జట్టు ముందుకు సాగి పోయింది. పోటీలను నిర్వహించే దేశానికి కప్పు రాదన్న వాదన, ఫైనల్లో సెకండ్ బ్యాటింగ్ ఎంచుకొన్న జట్టుకు మిగిలేది ఓటమేనన్న నమ్మకాలను శ్రీలంక జట్టు తుడిచి పెట్టేసింది. జట్టులోని ఓపెనర్ నుంచి చివరి ఆటగాడి వరకు కొదమ సింహాల్లా పోరాడిన లంకేయులకు కప్పు దాకుండా పోతుందా? చిన్న దేశమైనా, పొరుగున వున్న ఆ దేశ జట్టు నుండి మన ఆటగాళ్లు నేర్చు కోవాల్సింది చాలా వుంది.

నెల్లూరు -కె. విజయకుమార్

ఐఎఎస్‌లు చట్టానికి అతీతులు కారు!

ఇటీవల కర్నూలు జిల్లాలో ఐఎఎస్ ఆఫీసర్లు, ఇంజనీర్ల మధ్య ఘర్షణ జరగడం శోచనీయం. ఒక ఐఎఎస్ ఆఫీసరు, ఇంజనీరు మీద చేయి చేసుకోవడం తప్పు. దాన్ని కలెక్టర్ సమర్థించడం అంతకన్నా తప్పు. పంచాయితీ రాజ్ ఇంజనీర్ శాఖ, ప్రజాభివృద్ధి పనులకు అంకితమై పని చేసే శాఖ. అటువంటి శాఖను కించ పరచడమంటే ప్రజలను కించ పరచడం అవుతుంది. కర్నూల్‌లో దబ్బు దండకం ఎందుకు జరిగిందనే విషయం లోతుగా విచారించి, తప్పు చేసిన వారిని శిక్షించాలి. కాని బాధ్యత గల అధికారులు [illegible] చేసుకోవడం బాగోలేదు. ఏదైనా [illegible]స్థాపన, ప్రారంభోత్సవాలకు మంత్రులను ఎమ్మెల్యేలను తరలించుక వస్తారు.కాని అక్కడ ఐయ్యే ఖర్చులను మాత్రం భరించమ కోరు. ఇవన్నీ ఐఎఎస్‌లకు తెలియంది కాదు. పదవిలో కాసింత పెద్ద వారు కావచ్చు, కాని ఐఎఎస్‌లు చట్టానికి మాత్రం అతీతులు కారు.

[illegible] -పవన్

లింగ నిర్ధారణ పరీక్షలు రద్దు కాలేదు

ఇటీవల కాలంలో స్కా[illegible] పరీక్షలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా కడుపులో వి బిడ్డ వుండేది తెలుసు కొనేందుకు ఈ పరీక్షలను ఉపయోగించు కొంటున్నారు. ఆడపిల్లలైతే అబార్షన్లు చేయించు కోవడం పరిపాటై పోయింది. దీనివల్ల రాబోయే తరంలో ఆడపిల్లల జనన సంఖ్య తగ్గినా ఆశ్చర్య పోనక్కరలేదు. అటువంటి లింగ నిర్ధారణ పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాని ఈ పరీక్షలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. వీటి అడ్డు కట్టకు ఉచితమైన చట్టాలను చేయాల్సి వుంది.

కోవూరు -జి. ప్రమీల

పొగతోటను డాక్టర్లకు దత్తత ఇవ్వండి

నెల్లూరు టౌన్‌లో ఇటు సుబేదారు పేట నుంచి అటు ముత్తుకూరు రోడ్డు వరకు ట్రంకురోడ్డుకు రైలు కట్టకు మధ్యన వుండే ప్రదేశం డాక్టర్లు, నర్సింగు హోమ్‌లతో నిండి పోయింది. ఒకటో, రెండో పెద్ద లాడ్జీలు మాత్రమే ఈ వైపున వున్నాయి. మునిసి పాలిటీ వారికి భారం తగ్గించ డానికి ఈ ప్రదేశాన్ని డాక్టర్లు దత్తత తీసుకొని రోడ్లు, కాలాయిలు, పార్కుల మెయింటెనెన్స్, వీధులను శుభ్రపరచడం వంటి పనులు తామే జరిపిస్తే ఈ ప్రదేశం సుందర వనంగా తయారవుతుంది. మునిసిపల్ పన్నుల నుంచి ఈ ప్రాంతాన్ని మినహాయిస్తే, ఎవరైనా కొందరు డాక్టర్లు సంఘంగా ఏర్పడి ఈ పని చేస్తే బాగుంటుంది. శుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం వల్ల సగం రోగాలు నయమవు తాయనే విషయం డాక్టర్లకు తెలియంది కాదు. ఈ ప్రయత్నం చేస్తే బాగుంటుందేమో!

నెల్లూరు -ఎస్. కిరణ్ కుమార్

ప్రేక్షకుల తీరు బాగోలేదు

ఇప్పటి వరకు గెలుపు, ఓటములను సరి సమానంగా అంగీకరించిన మన దేశ క్రీడాభిమానులు కలకత్తాలో జరిగిన ప్రపంచ కప్పు క్రికెట్ పోటీల సెమీ ఫైనల్ మ్యాచ్‌లో దురుసుగా వ్యవహరించారు. శ్రీలంక ఫీల్డర్ల పై సీసాలు, చెప్పులు విసిరేటటు వంటి క్రీడాస్ఫూర్తి విరుద్ధ చర్యలు జరగడం నిజంగా దురదృష్ట కరం. మన జట్టు ఆటగాళ్ళ విఫలత పై నిరసన మరో రూపంలో చూపించాలి తప్ప, ప్రత్యర్థి జట్టును అవమానించడం వల్ల ప్రపంచంలో భారతీయుల పరువు మట్టి గొట్టుకు పోయింది. అభిమానం దురభిమానంగా మారితే క్రీడాస్ఫూర్తికి అర్థమే వుండదు.

కావలి -వి. పవన్

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

అదుగో అటు చూడండి తిప్పరాజు వారి సత్రం వద్ద రాట్న ప్రదర్శనం, గాంధీ జయంతిలో సూత్ర యజ్ఞం సాగించారు అతడు, ఇంకా గుర్తుకు రాలేదా?

మూలస్థాన వేణుగోపాల స్వామి వారి ఆలయం లోనికి హరిజనులను రానీయాలని పట్టు పట్టిన ధీరుడు, తదాశయ సాధనకై తొమ్మిది దినముల నిరశన వ్రతం సాగించిన నిష్కామ సేవకుడు.

"తనయూరి తదని తనమును" అన్నట్లు గాంధీ మహాత్ముడు పొట్టి శ్రీరాములు గార్ని శ్లాఘించే వరకు ఆయన శక్తిని గుర్తించ లేకపోయాం.

గాంధీ గారి మాటలు

"శ్రీ శ్రీరాములు అఖిల కాంగ్రెస్ వాది. నెల్లూరులో మానవ సేవనే పరమావధిగా యెంచి పని చేస్తున్నాడు. ఆయన అస్పృశ్య హరిజ నోద్ధరణకై అద్వితీ యుడుగ కష్టపడి పని చేస్తున్నాడు."

"యుగంధరుడు జయించాడు. ధర్మకర్తలు ముందు కొచ్చారు హరిజన ఆలయ ప్రవేశము సంగీకరిస్తూ, ఐక ఆలస్యముంటే ప్రభుత్వానిదే - అది వుండబోదు. కాంగ్రెస్ ప్రభుత్వం రానే వస్తున్నదొక పక్షం రోజుల్లో, వచ్చే రావటమే హరిజన దేవాలయ ప్రవేశము, మద్యపాన నిషేధ శాసనముల జేసి, జమీందారీల రద్దు బిల్లు, భూమిశిస్తు పునర్నిర్మాణ బిల్లు తీసుక వస్తారు. ఇది వరలోవలె మందగొడిగా గాక అగస్టు విప్లవ వేగంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అట్లా వ్యవహరిస్తేనే కాలానికి తగినట్లు అవుతుంది గదా మరి?"

శ్రీరాములు గారి నిరశన వ్రతం ప్రజలను మేల్కొల్పింది. హరిజన దేవాలయ ప్రవేశమును జిల్లా ప్రజల సానుభూతి బాగా లభించిందీ నిరశన వ్రతముతో.

నెల్లూరు ముచ్చట్లు

గయోపాఖ్యానం: యువకుల సాహసానికి సంతోషం. నటనా సంగీతం యే విధంగా వున్నా భావపుష్టి ఖూని అయింది. కృష్ణార్జునులు కొంత మెరుగ్గా కనిపించారు. ప్రతి పద్యానికీ పాట కచ్చేరి లేకుంటే యింకా మెరుగ్గా వుండేది.

బజారు ధరలు

మొలగొలుకులు	రూ. 144-0-0
పిల్లిపెసర తూ 1కి	14-0-0
ఉలవలు తూ 1 కి	18-8-0
బంగారు సవరను	రూ. 64-8-0
వెండి	1-9-0

-వి.మర్కండు

సిగరెట్ల ధరలు

2 పేజీ కొరవ

ఇండియా సందర్శించడం ఎక్కువ కావడంతో హోటళ్ల పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూంది. దేశంలో 5 స్టార్ హోటళ్ల సంఖ్య అవసరానికి సరిపడా లేదు. అందువల్ల వున్నవాటిలో రద్దీ పెరిగి, అక్యుపెన్సీ రేటు అధిక మౌతూవుంది. డాలర్ ధర పెరగడంతో వీరి లాభాలూ పెరిగాయి. ఈ పరిస్థితులలో హోటళ్ల షేర్లు పెరిగే అవకాశం వుంది. ఈ రంగంలో హోటల్ లీలా, భారత్ హోటల్లు కొనదగిన షేర్లు.

ఎస్‌బిఐ, ఫెడరల్ బ్యాంకు

పారిశ్రామి కాభివృద్ధి వల్ల బ్యాంకుల నిధులకై ఒత్తిడి పెరుగుతూంది. ప్రైమరీ మార్కెట్ సక్రమంగా లేక పోవడంతో పరిశ్రమలు తమ అవసరాలకు ప్రధానంగా బ్యాంకు అప్పుల పైనే ఆధార పడ్తున్నాయి. క్యాపిటల్ అడిక్వసీ రేటు బాగా వున్న బ్యాంకుల షేర్ల ధరలు పెరుగుతాయి. ఈ రంగంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫెడరల్ బ్యాంకు, ఓరియెంటల్ బ్యాంకు షేర్లు కొనుగోలుకు అనుకూల ధరలో లభిస్తున్నాయి.

నెల్లూరు మూలాపేట శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవములు

కృష్ణం కమల పత్రాక్షం శ్రవణ కీర్తనం
వాసుదేవ జగత్పూర్వం నౌమి నారాయణం హరిం



ప్రత్యేక కార్యక్రమములు

30.3.96	సత్యహరిశ్చంద్ర నాటకము
31.3.96	శ్రీ కృష్ణరాయబారం నాటకము
1.4.96	మ్యూజిక్ పార్టీ మరియు పాటకచ్చేరి
2.4.96	డ్యాన్సు ప్రోగ్రాము, భరతనాట్యం
3.4.96	సంగీత విభావరి, వేణుగాన కచ్చేరి
4.4.96	క్లాసికల్ బ్రేక్ డ్యాన్స్, కర్ణాటక లలిత భక్తి రస సంగీతము
5.4.96	డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నృత్య ప్రదర్శనము, పయోలిన్ ర్యాయిట్
6.4.96	భక్తిగీతాలు, కూపింగ్ డాల్ ప్రోగ్రాము
7.4.96	భరతనాట్య ప్రదర్శన, హరికథ
8.4.96	నృత్య ప్రదర్శన, బ్రహ్మంగారి నాటకము
9.4.96	సతి సావిత్రి నాటకము
10.4.96	బాలనాగమ్మ నాటకము
11.4.96	నాటకములు ప్రదర్శించబడును

గమనిక: ప్రతిరోజూ శ్రీస్వామి వారి ఉత్సవములు ఉదయం 8.30 గంటలకు సాయంత్రం 7.00 గంటలకు బయలుదేరును. 4.4.96 తేది గరుడసేవ రోజున మస్తాన్ అండ్ పార్టీ, తెనాలి వారి వ్యాడు కలదు.

ప్రతి రోజూ సాయంత్రం 7.00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

విద్యుద్దీపాలంకరణ పతి సూర్యనారాయణ, భీమవరం

30.3.96 నుండి 11.4.96 వరకు

తేది	వారం	ఉదయము	ఉభయకర్తలు	రాత్రి	ఉభయకర్తలు
30.3.96	శనివారం			అంకురార్పణ	కీ.శే. దొంతంశెట్టి రాదాకృష్ణయ్య జ్ఞాపకార్థం మోతరస్ స్టోర్స్, నెల్లూరు
31.3.96	ఆదివారం	ధ్వజారోహణం	శ్రీ టి. సుందరరామిరెడ్డి, B.A., B.L., అడ్వకేట్, నెల్లూరు	శేష వాహనము (నెల్లూరు ఉత్సవము)	కీ.శే. వీరాశెట్టి నాగరాజు గారి జ్ఞాపకార్థం శ్రీమతి వీరాశెట్టి నరసమ్మ అండ్ సన్సు వారు, పెద్ద బజారు, నెల్లూరు
1.4.96	సోమవారం	సూర్యప్రభ	శ్రీ వై. కృష్ణారెడ్డి, లెక్చరరు SVGS కాలేజి, నెల్లూరు, శ్రీమతి రమాదేవి	హంస వాహనము (పేట ఉత్సవము)	శ్రీ గంధవరపు లక్ష్మీనారాయణ రెడ్డి, కస్తూరిదేవి హైస్కూలు ఎదురుగా, నెల్లూరు
2.4.96	మంగళవారం	యాళి ఉత్సవం (సింహ వాహనము)	శ్రీ ర. భాస్కర్ ప్రా. భాస్కర్ పెయింట్స్ సంతపేట, నెల్లూరు	చంద్రప్రభ (నెల్లూరు ఉత్సవము)	కీ.శే. యస్కా వెంకమ్మ గారి జ్ఞాపకార్థం మనుమరు డా.యస్కా విజయకుమార్‌రెడ్డి, M.B.B.S. నెల్లూరు
3.4.96	బుధవారం	చప్పరము	శ్రీ సి. పిచ్చిరెడ్డి మల్లిఖార్జున ఫైనాన్స్, పాగతోట, నెల్లూరు	వెండి హనుమంతసేవ (నెల్లూరు ఉత్సవము)	స్వర్గీయ శ్రీ మాగుంట రామచరెడ్డి, స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి గార్ల జ్ఞాపకార్థం. శ్రీ మాగుంట సుధాకర్ రెడ్డి, శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి
4.4.96	గురువారం	మోహిని (గిన్నె ధిక్)	శ్రీ పలగాటి చంద్రశేఖర రెడ్డి వవలపేట - నెల్లూరు	గరుడ సేవ (నెల్లూరు ఉత్సవము) మూలపురులకు పేట ఉత్సవం	శ్రీమతి దొర్త శంకరమ్మ భర్త దొర్త శేషారెడ్డిగారు రామమూర్తి నగర్, నెల్లూరు. యస్.ఎస్.వి. కిరన్ కుమార్, ప్రా. శ్రీ వెంకటేశ్వర పార్థ వేర్ మరియు పెయింట్స్ కంపెనీ, సంతపేట, నెల్లూరు
5.4.96	శుక్రవారం			కళ్యాణము ఏనుగ వాహనము పూలంగిసేవ	కీ.శే. సూరం వెంకట రెడ్డి గారి దాన పత్రము ప్రకారము మరియు లేట్ మార్తి నరసింహారెడ్డి, రిటైర్డు మేనేజరు, శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం వారి జ్ఞాపకార్థం కుమార్తె శ్రీమతి పాన్నలూరు రజని మరియు అల్లుడు పాన్నలూరు శేషారెడ్డి, సుబేదారుపేట, నెల్లూరు
6.4.96	శనివారం	రథం	స్వర్గీయ సూకల పిరయ్య గారి వీలునామా ప్రకారం కీ.శే. పోలేటి సుబ్బరాయులు గ్రేడ్ గారి జ్ఞాపకార్థం. చిన్నబజారు, నెల్లూరు.		
7.4.96	ఆదివారం	పెద్దశాళి ఉత్సవం	కీ.శే. దర్శి గున్నాథం గారి జ్ఞాపకార్థం భార్య వెంకట సుబ్బమ్మ గారు. మూలాపేట, నెల్లూరు	గుర్రము వాహనము (పేట ఉత్సవము)	శ్రీ పి. మాలకొండారెడ్డి శివప్రియ ఫైనాన్షియర్స్, పాగతోట, నెల్లూరు
8.4.96	సోమవారం	తిరువాధి మీనుగులసేవ	శ్రీ యం. ఆ నారాయణ మూర్తి వాసు బుక్ డిపో	పాన్నవాహనము	శ్రీ గుండా ఆంజనేయులు అండ్ సన్స్, కళ్ళు సామానుల వ్యాపారము, 16/559, నర్తకి థియేటర్ ఎదురు వీధి, నెల్లూరు.
9.4.96	మంగళవారం			అవరోహణం	శ్రీ సన్నపరెడ్డి పెద వెంకటరెడ్డి సిటి మెడికల్స్, నెల్లూరు
10.4.96	బుధవారం			పడాయత్ - 1	
11.4.96	గురువారం			పడాయత్ - 2	

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తలు

ఆనం వివేకానందరెడ్డి మనేజింగ్ ట్రస్టీ | ఆనం చంద్రశేఖర రెడ్డి ట్రస్టీ | మన్నెం లక్ష్మీనాథిరెడ్డి ట్రస్టీ | తుమ్మల సుబ్బారెడ్డి ట్రస్టీ | మజ్జిగ చంద్రమౌళిరెడ్డి ట్రస్టీ | ఎ. విద్యాధరి మేనేజరు

Offset Printed at Navayuga Paper Products (India) Limited, Nellore